19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం 22 డిసెంబరు 2025
పేజీలు 8



# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ప్రకాశం జిల్లాలో వంద శాతం పూర్తి చేయాలి**

**ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి**

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్ : ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపుని చ్చారు. ఆదివారం మండల పరిధిలోని తూర్పు నాయుడు పాలెం పంచాయితీ కార్యాల యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మంత్రి జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. తల్లి తండ్రులు బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారు భవిష్యత్తులో పోలియో వ్యాధి భారిన పడకుండా కాపాడుదాం. వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లి 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలి. జిల్లాలో 100 శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదేశించారు.





# డాక్టర్ ఉగ్రకు జిల్లా పగ్గాలు

**ప్రకాశం లోక్‌సభ అధ్యక్షునిగా ఎమ్మెల్యే ఉగ్ర**

**ప్రధాన కార్యదర్శిగా కొటారి నాగేశ్వరరావు**

**అభినందనలు తెలిపిన జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు**





ఒంగోలు, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి ప్రకాశం పగ్గాలు అప్పగించారు. తెలుగు దేశం పార్టీ ప్రకాశం లోక్‌సభ అధ్యక్షునిగా ఉగ్ర నరసింహారెడ్డిని ఆ పార్టీ అధిష్టానం నియమించింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఒంగోలు నగరానికి చెందిన కొఠారి నాగేశ్వరరావు నియమితులైయ్యారు. ఈ మేరకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాబితాను విడుదల చేశారు.

## ఎంపి మాగుంట అభినందనలు

ప్రకాశం జిల్లా లోక్‌సభ అధ్యక్ష, కార్యదర్శులుగా నూతనంగా నియమితులైన ఉగ్ర, కొఠారికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అభినందనలు తెలియజేశారు. మాగుంటతో పాటు ప్రకాశం జిల్లాలోని శాసన సభ్యులు, ఇన్‌చార్జ్‌లు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న ఛైర్మన్‌లు, పార్టీ ముఖ్య నేతలు అభినందనలు తెలిపారు.




# నూరు శాతం వ్యాక్సిన్ వేసేలా చర్యలు

**పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పనిసరి**

**రాజీవ్ గృహకాలనీలో వ్యాక్సిన్ వేసిన కలెక్టర్ పి.రాజాబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పిల్లలంద రికీ రెండుచుక్కలు పోలియో వ్యాక్సిన్ వేయించి పోలియో మహమ్మారి నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు జిల్లా కలెక్టర్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయసు లోపు పిల్లలు 2లక్షల 44 వేల 112 మంది ఉన్నారని పిల్లలందరికీ నూరుశాతం పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు లోపు పిల్లలందరికీ నిర్లక్ష్యం చేయకుండా పోలియో వ్యాక్సిన్ వేయించాలన్నారు. జిల్లాలో పోలియో వ్యాక్సిన్ మూడు రోజుల పాటు పిల్లలకి ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ నెల 21 ఆదివారం పోలియో దినం సందర్భంగా జిల్లాలోని అన్ని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బస్టాండ్లలో రైల్వే స్టేషన్ వద్ద పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. సోమవారం, మంగళ వారాలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో, పట్టణాల్లో ప్రతి ఇంటికివెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేస్తారని ఆయన చెప్పారు. ఒంగోల్ రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య



మిగతా 6లో




# ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లో పది కిలోలు గంజాయి పట్టివేత

చీరాల, మేజర్‌న్యూస్: గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృత సోదాలు నిర్వహిస్తోంది. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్‌బీ-2 ఇన్స్పెక్టర్ ఎం. రాంబాబు ఆధ్వర్యంలో బాపట్ల, చీరాల పోలీసులు, జీఆర్పీ, ఈగల్ సెల్, డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అక్రమంగా రవాణా చేస్తున్న 10 కేజీల గంజాయి చీరాల రైల్వే స్టేషన్లో స్వాధీనం చేసుకుని, కేరళ రాష్ట్రానికి చెందిన అసిన్ శిబూ (23) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. విజయనగరం నుంచి కేరళకు గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటి వరకు గంజాయి కేసుల్లో 228 మందిపై షీట్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు వాహన తనిఖీలు, ట్రైన్ చెకింగ్, డ్రోన్ నిఘా, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నిందితుడిపై తదుపరి విచారణ కొనసాగుతున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

# రాష్ట్ర స్థాయి బాలుర ఖోఖో విజేత ప్రకాశం

- **బాలికల విజేత చిత్తూరు**
- **ఖోఖో చరిత్రలో పంగులూరుకు ప్రత్యేక స్థానం: మాజీ ఎమ్మెల్యే గరటయ్య**
- **ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు**




పంగులూరు, మేజర్‌న్యూస్: క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఛైర్మన్ బాచిన చెంచు గరటయ్య అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి అండ్ బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న 44వ రాష్ట్రస్థాయి ఖో ఖో టోర్నమెంట్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన బాలికల సెమీఫైనల్ మ్యాచ్లో ప్రకాశం విజయనగరం తలపడగా మ్యాచ్ సమంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పోలియో వ్యాక్సిన్‌లో మాజీ సర్పంచ్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలియో రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం ఆదివారం నుండి మూడు రోజులు పాటు కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా లిబాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డే సంఘం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయించారు. ఈ సందర్భంగా కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసులి పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులు ఉదయం ఏడు గంటలకల్లాతమ పిల్లలను పోలియో కేంద్రానికి తీసుకువచ్చి వ్యాక్సినేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రుక్మిణి, అంగన్వాడి సిబ్బంది చింత సుజాత తో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పర్చూరులో పల్స్‌పోలియో

పర్చూరు మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఆదివారం పర్చూరులో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. బొమ్మల సెంటర్, బస్టాండ్ మరియు పాఠశాలల్లో ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణ మోహన్ ప్రారంభించారు. డాక్టర్ పృథ్వీరాజ్ నేతృత్వంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సాదిక్, ఎం. ప్రదీప్ కుమార్, సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి, దండా శ్రీనివాసరావు సహా రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



## చీరాల బీచ్‌లో శక్తి టీం అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు ప్రతి శనివారం మరియు ఆదివారం బీచ్ డ్యూటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చీరాల బీచ్‌లకు వచ్చే యాత్రికులకు సముద్రంలో లోతుకు వెళ్లరాదని, మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లరాదని సూచనలు చేశారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి టీం లేడీ కానిస్టేబుల్స్ సునీత, ధనలక్ష్మి యాత్రికులకు సూచనలు చేశారు.



## పోలియో చుక్కలు వేసిన మహమ్మద్ అఫ్జల్

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందోలు ప్రభుత్వ ఆయుర్వేదిక వైద్యశాల నందు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్జల్ మండలంలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లల కు అందరు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు వారి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేయించాలని గ్రామ ప్రజలకు కోరారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



చీరాల, మేజర్‌న్యూస్: ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. బాపట్ల జిల్లా చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల చక్కటి భవిష్యత్తుకు పోలియో చుక్కల మందు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులు బాధ్యతతో తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రపంచంలో పోలియో రహిత భారతంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, పిక్కి నారాయణ, దోగుపర్తి వెంకట సురేష్, రామిరెడ్డి, గొర్ల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నక్కల వీరరాఘవులు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామానికి చెందిన నక్కల వీరరాఘవులు తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా అభినం దించారు. బీసీ నేతగా పార్టీ పటిష్టతకు విశేషంగా కృషి చేస్తున్న రాఘవకు సముచిత స్థానం లభించిందని వారు పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గం నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన నక్కల వీరరాఘవులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుకు ఆయన అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ యాదవ సాధికార కన్వీనర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పనితీరు, పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నక్కల వీరరాఘవులకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించారు. ఈ సందర్భంగా నక్కల వీరరాఘవులు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు, మంత్రి సత్యప్రసాద్‌లకు కృతజ్ఞతలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రైతు పక్షపాతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ లు మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నిషేధిత భూముల జాబితా నుంచి బాపట్ల జిల్లాలో పట్టాదారు భూములను తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంపట్ల ఆంధ్రప్రదేశ్ జనతాదళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు హర్షం.వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి రెవిన్యూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి,రెవిన్యూ మంత్రి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో నిషేధిత భూ ముల జాబితా చుక్కల భూముల జాబితా నుంచి భూములను తొలగించడం పై తీసుకున్న నిర్ణయం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ జిల్లా జాయింట్ కలెక్టర్ భావన రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి లకు ముఖ్యమంత్రి ప్రశంసించడం పట్ల సాయిబాబు సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు ధన్యవాదములు తెలిపారు. పట్టాదారు భూముల సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో పాటు ఇతర జిల్లా అధికారులు సత్వరం చర్యలు తీసుకోవడం పట్ల సాయిబాబు హర్షం వ్యక్తం జేశారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



బాపట్ల మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 జన్మదిన సందర్భంగా రాష్ట్ర యువజన కార్యదర్శి జయ భారత రెడ్డి మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో పలువురు యువకులతో కలిసి రక్తదానం చేశారు. పట్టణం టలోని రథం బజార్ వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు భారీగా తరలివచ్చిన అభిమానులు మధ్య భారీ కేక్ కట్ చేశారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి మాట్లాడుతూ రాబోయేది వైఎస్ఆర్సిపి ప్రభుత్వమే వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు మండల పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి కోకి రాఘవరెడ్డి, చెంచయ్య జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.

## కూచినపూడిలో పల్స్‌పోలియో కార్యక్రమం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కూచినపూడిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము ప్రారంభించి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు వైద్య సిబ్బందితో కలిసి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో చుక్కలు చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ ధ్యాన మహోత్సవ వేడుకలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు ఇంకొల్లు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇంకొల్లు తహశీల్ధారు ఏ.వి.ఎస్ శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది మేకల రవీంద్రనాథ్‌రెడ్డిలు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై ధ్యాన ప్రాముఖ్యతను గురించి వివరించారు. ధ్యాన గురువు షేక్ సుబాని గంట పాటు ధ్యానం చేయించి ధ్యానం చేయటం వలన జరిగే ఫలితాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా తహశీల్ధారు శ్రీనివాస్ మాట్లాడుతూ హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన పద్ధతి ద్వారా ధ్యానం చేసే పద్ధతిని గురించి వివరించారు. కార్యక్రమంలో కళ్యాణ మండపం అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసరావు, దోగిపర్తి సుబ్బారావు, అనంతలక్ష్మి, షేక్ అజీమ్ పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా అధ్యక్షులుగా సలగల రాజశేఖర్‌బాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సలకల రాజశేఖర్ బాబు ను నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు ఇచ్చింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని పార్టీని జిల్లావ్యాప్తంగా బలోపేతం కృషి చేస్తానని, పార్టీలో జిల్లా వ్యాప్తంగా అందరిని కలుపుకొని పోతానని ఎక్కడా కూడా ఎలాంటి అసంతృప్తులకు తోవ లేకుండా అందర్నీ ఒకటి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



## అధిక లోడుతో ప్రయాణీకులను ఎక్కించకండి: సిఐ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కాలం విలువైనది ప్రాణం బహు స్వల్పమైనది గుర్తుపెట్టుకోండి అంటూ సింగరాయకొండ సీఐ చావా హజరత్ అయ్యా అధిక లోడుతో ప్రయాణం చేస్తున్న డైవలకు కౌన్సిలింగ్ వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం చేపట్టారు ఈ సందర్భంగా సింగరాయకొండ సిఐ మాట్లాడుతూ ఎన్నిసార్లు చెప్పాలి ఒకసారి చెబితే అర్థం కాదా అధిక రోడ్డు తో ప్రయాణికులు ప్రమాదాలు జరుగుతాయి పరుసారి చెబుతుంటే అర్థము కాదా అంటూ సింగరాయకొండ సిఐ ఆటో డ్రైవర్లకు ట్రాక్టర్ డ్రైవర్లకు హెచ్చరించారు పద్ధతులు మార్చుకోండి ప్రాణం పోతే మళ్ళీ రాదు పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోకండి ఈసారి కానీ ఎక్కించుకున్నట్టుగా తెలిస్తే పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి కోర్టుకు హాజరు పరుస్తాం గుర్తుపెట్టుకో ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు ఈయన వెంట ఎస్సై బి మహేంద్ర పోలీస్ సిబ్బంది ఉన్నారు

సూర్య
www.suryaa.com





## అధిక లోడుతో ప్రయాణీకులను ఎక్కించకండి: సిఐ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కాలం విలువైనది ప్రాణం బహుస్వల్పమైనది గుర్తుపెట్టుకోండి అంటూ సింగరాయ కొండ సీఐ చావా హజరతయ్యా అధిక లోడుతో ప్రయాణం చేస్తున్న డ్రైవలకు కౌన్సిలింగ్ వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం చేపట్టారు. ఈ సందర్భంగా సింగరాయకొండ సిఐ మాట్లాడుతూ ఎన్నిసార్లు చెప్పాలి ఒకసారి చెబితే అర్థం కాదా అధిక రోడ్డుతో ప్రయాణికులు ప్రమాదాలు జరుగుతాయి పరుసారి చెబుతుంటే అర్థము కాదా అంటూ సింగరాయకొండ సిఐ ఆటో డ్రైవర్లకు ట్రాక్టర్ డ్రైవర్లకు హెచ్చరించారు. పద్ధతులు మార్చుకోండి ప్రాణం పోతే మళ్ళీ రాదు పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోకండి ఈసారి కానీ ఎక్కించుకున్నట్టుగా తెలిస్తే పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి కోర్టుకు హాజరు పరుస్తాం గుర్తుపెట్టుకో ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు ఈయన వెంట ఎస్సై బి మహేంద్ర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కొప్పెరపాడులో వ్యవసాయ ప్రదర్శన క్షేత్రం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో ఆదివారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో వరి పంటలో రైతులు భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు అందించే విధానంపై ప్రదర్శన క్షేత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వరి పంటకు సంబంధించి తగు సలహాలు, సూచనలు చేశారు. మార్టూరు ఆత్మ అధికారి కోట రామిరెడ్డి మాట్లాడుతూ నేలలో భాస్వరం నిల్వలు పరిమితికి మించి ఉన్నాయని,అందువలన భాస్వరం ఎరువును కరిగించే మొక్కకు అవసరమైన రూపంలో అందించే పాస్ఫోబాక్టీరియా అను జీవన ఎరువులును వాడుకోవాలని రైతులకు సూచించారు. ఆత్మ ద్వారా అమలవుతున్న ప్రదర్శనక్షేత్రాలు రైతు శిక్షణా కార్యక్రమాలు రైతు విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తారని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు చెన్నకేశవ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను విధిగా పాటించాలి: తహసీల్దార్



త్రిపురాంతకం, మేజర్ న్యూస్. త్రిపురాంతకం మండలంముడి వేముల గ్రామంలోని పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వమిత్వ అనే కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో అమలు చేసే విధంగా గ్రామ సర్పంచి మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముడి వేముల గ్రామ పంచాయతీలోని ముడివేముల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఈ కార్యక్రమంపై అవగాహన కలిగే విధంగా వివరించారు. పరిశుభ్రంగా ఉందాం ఆరోగ్యంగా జీవిద్దాం అనే విధంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండలమండల రెవెన్యూ తహసిల్దార్ చీరాల కృష్ణమోహన్ గ్రామ సర్పంచ్ దర్శి రాధాకృష్ణ మూర్తి మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో స్వ మిత్వ కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో ప్రతివిద్యార్థి పాఠశాలలోనూ స్వగృహాలోను పరిశుభ్రతగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని తాసిల్దార్ కృష్ణమోహన్ తెలిపారు. గ్రామ సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాఠశాలలో కూడా పరిశుభ్రతగా ఉండడంతోపాటు ఇరుగుపొరుగు వారు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా తెలియజేయాలని ఆయన అన్నారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు వీఆర్వో కృష్ణారెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



పంగులూరు, మేజర్ న్యూస్: సమాజంలోని పేదవారికి సహాయం చేయాలనే తలంపుతో విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు తక్కెల పాటి రామకృష్ణ అన్నారు. మండలంలోని రేణింగవరం గ్రామంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ సేవాట్రస్ట్ సభ్యులు, సేవా బంధువుల సహకారంతో శీతాకాలం మంచు చలి బాగా పెరుగుతున్న సందర్భంగా పేదవారికి చలికి రక్షణగా నూలు దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లును ఆదివారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసులు, పంగులూరు మండల సంఘ అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, ట్రస్ట్ ఉపాధ్యక్షులు కొండముది ఆంజనేయులు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపాటి నాగేంద్ర ప్రసాద్, కోశాధికారి రావినూతల శ్రీనివాస్ (సాఫ్ట్వేర్) పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారని వారు తెలిపారు.

## నీలంపాలెంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని నీలం పాలెంలో ఆదివారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సెయింట్ తెరిసా చర్చి ఫాదర్ డిఎస్ పాల్ విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. క్రీస్తు పుట్టుక ప్రపంచానికి తెలియజేసేలా క్రిస్మస్‌ను అత్యంత వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. నగర మేయర్ గంగాడ సుజాత, డాన్ బోస్కో రెక్టర్ ఫాదర్ మైకెల్, డాక్టర్ జాలాది మణిబాబు, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ మైకల్ సిబి, తెలుగు దేశం పార్టీ 5వ డివిజన్ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు, పెద్దలు కసుకుర్తి కోటమ్మ, కీర్తి మెడికల్ తిరుపతిరెడ్డి, వాటర్ ప్లాంట్ రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ గీతాలు ఆలపించి చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టి 500మందికి క్రిస్మస్ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నీలం పాలెం యూత్ ఆధ్వర్యంలో జరిగింది.

## యుటిఎఫ్ అధ్యక్షుడిగా మార్నేని రామారావు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని యుటిఎఫ్ భవన్‌లో ఆదివారం పామూరు మండల యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ శాఖ నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు బలమైన నేతృత్వం అవసరమన్న అభిప్రాయంతో ఈ ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజా రహమతుల్లా వ్యవహరించగా జిల్లా కార్యదర్శి వి. సాంబశివరావు ఎన్నికల పరిశీలకులుగా హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో మార్నేని రామారావును పామూరు మండల యుటిఎఫ్ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా డోల ఉదయ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా, వడ్లమని శ్రీనివాసులును కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం వారి హక్కుల సాధన, విద్యారంగ అభివృద్ధి లక్ష్యంగా సమర్థంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఎన్నికల అనంతరం పలువురు ఉపాధ్యాయులు నూతన అధ్యక్షుడు మార్నేని రామారావుకు అభినందనలు తెలిపారు.

## తూమాడులో చురుగ్గా సాగుతున్న సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామంలో 13 లక్షల వ్యయంతో సైడే నైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు. ఈ నిర్మాణ పనుల్లో నాణ్యతతో పనులు చేపడుతున్నట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ పనులలో గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు తోక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులు చేపడుతున్నారు.

## పాపినేని పల్లెకు అదనపు బస్సులు నడపాలి



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పాపినేనిపల్లి, వెలగలపాయ లోయకు అదనపు ఆర్‌టిసి బస్సులు నడపాలని బీజేపీ సీనియర్ నాయకులు రమణారావు శనివారం ఆర్‌టిసి చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డికి వినతి పత్రం అందచేశారు.

## గ్రానైట్ వాహనాలు తనిఖీ

బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక గ్రానైట్ క్వారీల నుండి కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్న రెండు గ్రానైట్ లారీలను బాపట్ల ప్రాంతీయ రవాణా శాఖ అధికారి రంగారావు తనిఖీ చేశారు.డ్రైవర్ల లైసెన్సులు,గ్రానైట్ రవాణాకు సంబంధించి టాక్స్ చెల్లింపులు తదితర అంశాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. బల్లికురవ, అద్దంకి రహదారిలో స్థానిక పోలీస్ స్టేషన్కు సమీపంలో ఈ వాహనాలను ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా అద్దంకి, పంగులూరు, బల్లికురవ ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రవాణా చేసే వాహనాలను నమోదు చేసే ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండలంలో గొట్లగట్టు, చిన్నారి కట్ల, నాగరాజుకుంట, గనివానిపాడు మునగ పాడు, వెలిగండ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో వైయస్సార్ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు తొలుత పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొట్లగట్టులో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోర శంకర్ రెడ్డి, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, చిన్నారికట్ల మాజీ సొసైటీ అధ్యక్షులు ఉడుముల కాశిరెడ్డి,జిల్లా జాయింట్ సెక్రటరీ నాగం ప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగం సెక్రటరీ కె.వి సుబ్బారావు, జిల్లా వెవర్స్ వింగ్ మెంబెర్ పసల చెన్నకేశవులు,జిల్లా కార్యదర్శి చిరుగురి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీలు ఉపుటూరి పెద్ద వెంకటయ్య, గోనుగుంట్ల శ్రీనివాసులు, మండల పార్టీ ఉపఅధ్యక్షులు పోలసాని నారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగం బాలగురవయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చినారికట్ల జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి, విద్యార్థివిభాగం కన్వీనర్ ఏలూరు సంజీవరెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొనకనమిట్లలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు. నాగరాజుకుంట లో రేగడపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కామాసాని వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. గనివాని పాడు, మునగపాడు, వెలిగండ్ల గ్రామాలలో సర్పంచులు గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సూర్య www.suryaa.com



# పేద వర్గాలకు అండగా గ్రేస్ ఫౌండేషన్







వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలోని పరిసర గ్రామాల పేద వర్గాలకు గ్రేస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అనేక రూపాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి బాసటగా నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది.సమస్త వ్యవస్థాపకులు డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు తనకున్న దానిలో పేద వర్గాలకు సహాయ పడాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఈప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్నారు.ఆయన సేవ నిరతిని గ్రహించి గౌరవ డాక్టరేట్ కూడా ప్రధానం చేశారు.ముఖ్యంగా ఈ ట్రస్ట్ ద్వారా పేద వర్గాలకు కనీస అవసరతలు,విద్య,ఉపాధి,గ్రామాలలో మంచినీటి సదుపాయాలు వంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి,ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగి తనకున్న దానిలో పేదలకు సహాయపడాలనే సదుద్దేశంతో చొరవ చూపే డాక్టర్ కైతే పల్లి షాలెం రాజు చిన్న రైతు కుటుంబంలో జన్మించాడు రేపల్లె సమీపంలోని చెన్నుపల్లి వారి పాలెం అనే గ్రామంలో కైతే పల్లి వీరయ్య.. రాజకుమారీ ల తొలి సంతానంగా జన్మించారు. ఇంటర్మీడియట్ వరకు రేపల్లెలో చదివి డిగ్రీ ఆంధ్రలోదరం కళాశాలలో చదువుకున్నారు, అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో పిజి చదివారు, విద్యాభ్యాసం పూర్తి చేశారు, తన అమ్మమ్మ గారు ఊరు అయినటువంటి మూల్పూర్ లో కొంతకాలం ఉన్నారు,ప్రేమ వివాహం అనంతరం ఏదో సాధించాలని, పదిమందికి ఉపయోగపడాలి అనే పట్టుదలతో హైదరాబాదుకు చేరుకొని అక్కడ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలోచేరారు.కొన్ని సంవత్సరాల తర్వాత ఆ ఉద్యోగాన్ని మానివేసి 2012లో సొంతంగా సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీ ప్రారంభించి నేడు మూడువేల మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో మరియు ఇతర దేశాల్లో తన కంపెనీ ద్వారా అనేకమందికి ఉపాధి అవకాశాలు కల్పించారు.అదే స్ఫూర్తితో గ్రేస్ ఫౌండేషన్ సంస్థ స్థాపించి దాని ద్వారా పేద వర్గాలకు సహాయపడేందుకు తనకు వచ్చే ఆదాయంలో సగభాగం పేద వర్గాలకు విద్య, వైద్యం,వంటి కార్యక్రమాలతో పాటు ఇల్లు,పెళ్లిళ్ల వంటి కార్యక్రమాలకు సహాయ పడటంతో పాటు ఇతర సదుపాయాలు కల్పన కూడా సహాయపడుతూ ఆదర్శంగానే నిలుస్తున్నారు, గ్రేస్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో పాటు విద్య ఉపాధికి సహాయపడుతు పేద వర్గాలకు ఆపద్బాంధవుడుగా షాలెం రాజు గుర్తింపు పొందారు, వేసవికాలంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం,అగ్ని ప్రమాదాల సంభవిస్తే ఆ కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించటం,ముఖ్యంగా పేదవర్గాల్లో ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి ఆసరాగా నిలబడి మృతుడుని ఖననం చేసేందుకు మట్టి ఖర్చులు నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ బడుగు వర్గాలకు ఆత్మబంధువుగా నిలుస్తున్నారు, ఇటువంటి సేవా కార్యక్రమాలు అందిస్తున్న గ్రేస్ ఫౌండేషన్ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతూ గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెం రాజు నిండు నూరేళ్ళ వర్ధిల్లుతూ ఆయన ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చే విధంగా ఆయన మంచి ఉన్నతి లో ఉండాలంటూ ఈ ప్రాంత ఆకాంక్షిస్తున్నారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేష అలంకరణ చేశారు. శ్రీ నిదానం పాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. గర్భగుడితో పాటు దేవాలయాన్ని పూలమాలలతో అలంకరిం చారు. దర్శికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం వివిధ రకాల పూలతో దేవాలయాన్ని అలంకరింప చేస్తుంటాడు. ఇటీవల జరిగిన అమ్మవారి అన్నదాన కార్యక్రమానికి భారీ విరాళాన్ని హరీష్ అందజేశారు. అదే విధంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి 75 వేల రూపాయల వ్యయంతో దేవాలయంలో వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. హరీష్‌ను ఆలయ సిబ్బందితోపాటు భక్తులు అభినందించారు.



## 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పోతిరెడ్డి తిరుపతిరెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతి రోజూ గుర్తు చేస్తూ ప్రజల జీవితాలతో ముడిపడి నడిచే సర్వమే సూర్య పత్రిక అని టిడిపి యువ నియోజకవర్గ సీనియర్ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం 'సూర్య' పామూరు రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండ్లగుంట పీరయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకి దేవిరెడ్డి శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా లోక్‌సభ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డికి కూటగుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులరెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు.

## మహిళా కళాశాలలో సెమీ క్రిస్మస్




భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో హార్వెస్ట్ ఇండియా ఇన్స్టిట్యూషన్స్, ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,జడ్పిటిసి సభ్యులు తిరువీదుల ఉదయ భాస్కరి లు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు క్రైస్తవ సోదర–సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండలానికి చెందిన కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగ వేడుకలు ఘనంగా జరిగాయి.

## పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చిన్నారులకు ఎమ్మెల్యే పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 5సం॥ల లోపు చిన్నారులకు తల్లిదండ్రులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలని పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మినేని వెంకట రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, యువత అధ్యక్షులు రవి, కొట్టే నాగ ప్రసాద్, కొలిపర్తి మారుతీ కుమార్, అంజనాయుడు, డా.ప్రియర్శనంద తదితరులు ఉన్నారు.



## పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక బాపట్ల పట్టణం రైల్వే పేట ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రిబ్బన్ కత్తిరించి కలెక్టర్ ప్రారంభించారు. చిన్నారులకు ఆయనే స్వయంగా పోలియో చుక్కలు వేసి, గుర్తు వేశారు. పోలియోను బాపట్ల జిల్లా నుంచి తరిమి వేయాలని కలెక్టర్ చెప్పారు. పోలియో రహిత భారత్ దేశం నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం జయప్రదంగా సాగితే దేశంలో ఎక్కడ పోలియో లేకుండా అంతం చేయవచ్చన్నారు. దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేస్తున్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,315 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్డిఓ పి గ్లోరియా, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, తహసిల్దార్ షాలీమా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానం పత్రికలే



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రభుత్వానికి ప్రజలకు ఎప్పటికప్పుడు వివరాలను తెలియపరిచే మూలస్తంభం పత్రిక లేనని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో "నేటి దినపత్రిక సూర్య"యాజమాన్యం రూపొందించిన 2026 వ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆదివారం ఎమ్మెల్యే ఆనందబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ కుంచె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు సౌజన్యంతో దినపత్రిక దినదిన ప్ర వర్ధమానంగా ప్రజలకు నూతన వోరవడితో నిత్యం వార్తలను అందిస్తున్నదని ప్రతి ఒక్కరూ దినపత్రిక పాఠకులుగా ఉండాలని ఆయన కోరారు.ముందుగా క్యాలెండర్ పార్సిల్ ను రిబ్బన్ కత్తిరించి ఎమ్మెల్యే ఆనందబాబు ఆదివారం సాయంత్రం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల మాజీ వైస్ ఎంపీపీ యద్ధ జయ శీలరావు,డొక్కు పెద శ్రీనివాస రావు,కంభం సుధీర్,ఆదిన బసవ పున్నయ్య, డొక్కు చిన్న శ్రీనివాసరావు,కొన్నిపాటి లోకానంద, కొలుసు పోతురాజు,యార్లగడ్డ పాండురంగారావు, పునుగుపాటి పున్నారావు,కొలుసు శ్రీమన్నారాయణ, ఇర్ఫాన్ బేగ్,సంషూ ద్దీన్,పలువురు పార్టీ నాయకులు, సూర్య దినపత్రిక పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి గుడి పున: నిర్మాణానికి భక్తుల విరాళాలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగొల్లపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి, ఆంజనేయస్వామి వారి దేవస్థానం పున: నిర్మాణం కొరకు స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నిర్మాణానికి సిజియఫ్ నిధుల నుండి 75లక్షలు మంజూరు కాగా మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ కింద రూ. 25లక్షలు చెల్లించవల్సియున్నది. ఆదివారం జరిగిన సమావేశంలో మొదటిగా స్థానిక శాసనసభ్యులు రూ.10లక్షలు ఆలయ కార్యనిర్వాహణాధికారికి అందచేశారు. తదుపరి బత్తుల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు రూ. 50లక్షలు(యుఎస్ఎ), చెక్క మధుసూదన్ రావు రూ. 10లక్షలు, అహల్య రూ. 10లక్షలు, ఇతర భక్తులు లక్ష రూపాయలు చొప్పున ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము జగన్మోహన్‌రెడ్డి, బత్తుల రామకృష్ణారెడ్డి, కందుల నారాయణ రెడ్డి, మాలపాటి గోపాల్ రెడ్డి, చెక్క చెన్నకేశవులు, చెక్క మధుసూదన రావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ యుగంధర్, ధూళిపాళ్ల వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

### గిద్దలూరులో పల్స్‌పోలియో



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పోలియో రహిత సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ఆరోగ్య శాఖ సిబ్బంది, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, మరియు తెలుగుదేశం, బీజేపీ, జనసేన, నాయకులు, పట్టణ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### జరుగుమల్లిలో పల్స్‌పోలియో విజయవంతం



జరుగుమల్లి మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయించే కార్యక్రమం ఆదివారం నిర్వహించిన జరుగుమల్లి ప్రాథమిక వైద్యాధికారి కావ్య శ్రీ తెలిపారు జరుగుమల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రాలు నిర్వహించడం జరిగిందన్నారు అలాగే కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కూడా సబ్ సెంటర్ గ్రామాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు అంతే కాకుండా కామేపల్లి పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో కూడా పోలియో కేంద్రాలు చేపట్టినట్టు ఆమె తెలిపారు అయితే ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో 95 శాతం పూర్తి చేయడం జరిగింది అన్నారు మిగిలినవి సోమ మంగళవారాల్లో ప్రతి ఇంటిని తిరిగి ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆమె తెలిపారు.

### పంగులూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో



పంగులూరు, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలలోపు పిల్లలంతా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకో వాలని రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని పంచాయతీ కార్యాలయం వద్ద పల్స్ పోలియో కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ పోలియో నిర్మూలనకు కంకణం కట్టుకుందని, ఎన్నో దేశాలలో పోలియో నిర్మూలనకు మూల కారణం రోటరీ ఇంటర్నేషనల్ అని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, రాష్ట్ర సిపిఎం నాయకులు ఎన్ రంగారావు, టిడిపి నాయకులు బాచిన చౌదరి బాబు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్ర రామారావు, వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఎస్తేరు రాణి, ఆశా వర్కర్ అంజమ్మ , సంధ్య పలువురు పాల్గొన్నారు.

### బల్లికురవలో నిండైన జీవితానికి రెండు చుక్కలే బలం



బల్లికురవ మేజర్‌న్యూస్: మండలంలోని నక్కబొక్కల పాడు, బల్లికురవ, రామాంజనేయపురం, పలు గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కల వేయించారు. నక్కబొక్కల పాడు గ్రామ పాఠశాలలో నిర్వహించిన పోలియో చుక్కల కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలను వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య మాట్లాడుతూ నిండైన జీవితానికి రెండ చుక్కలే బలమన్నారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాల ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో బల్లికురవ సర్పంచ్ వందిరి అంజిబాబు, కమతం మంగారావు తదితరులు పాల్గొన్నారు.

### నిండు జీవితానికి రెండు చుక్కలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్లూరు, తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరు సచివాలయంలో 2662 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతి ఒక్క పిల్లలకు పోలియో చుక్కలు వేస్తే వారి నిండు జీవితానికి ఎటువంటి ఇబ్బందులు ఉండదని ఆరోగ్యవరంగా ఎటువంటి సమస్యలు రావని ఆమె తెలిపారు. తూర్పు గంగవరం బస్టాండ్ సెంటర్లో క్యాంపు పెట్టడం జరిగిందని దాని ద్వారా ప్రయాణికులు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం కుదురుతుందని ఆరోగ్య కేంద్ర సిబ్బందిని 6 టీంలుగా విభజించి 97శాతం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ బాబు, సుశీల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### చీమకుర్తిలో పల్స్ పోలియో విజయవంతం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాంనగర్ అంగనవాడి కేంద్రంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాలి మాధవరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో శిబిరాన్ని డాక్టర్ బేబీ, మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ కే గంగాధర్ రావులు ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ బాలల నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదంతో ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు, ఆరోగ్యవంతమైన చిన్నారులే దేశానికి రేపటికి సంపదని తల్లిదండ్రులు ఇటువంటి అపోహలకు ఆస్కారం ఇవ్వకుండా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఉదయం నుంచి ప్రారంభమైన పల్స్ పోలియో శిబిరంలో సుమారు 200 మందికి పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది జి. నిర్మల, అంగనవాడి కె. రమాదేవి, ఆశ వర్కర్లు సిహెచ్ సుశీల, పి. శ్యామలాదేవి, కాలనీవాసి డాక్టర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### కొమరోలులో పల్స్ పోలియో విజయవంతం



కొమరోలు, మేజర్ న్యూస్: మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారనాడు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. కార్యక్రమాన్ని కొమరోలు రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన డాక్టర్లు చంద్రశేఖర్, వేణుగోపాల్ రెడ్డి, శాంతి,హసీనార ల ఆధ్వర్యంలో హెచ్ ఈ ఓ ఆవులయ్య పర్యవేక్షణలో హెల్త్ వర్కర్లు, ఆశ వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 2733 మందికి గాను 2631 మందికి పోలియో వ్యాక్సిన్ ను వేసి తొంబై ఆరు శాతం పూర్తి చేయడం జరిగింది. రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 2074 మంది గాను2050 మందికి పోలియో వ్యాక్సిన్ వేసి 98 శాతం పూర్తిచేసినట్లు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### సీతారామపురంలో చిన్నారులకు పోలియో చుక్కలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సీతారామపురం 10వ నంబరు సెంటర్‌లో సుబ్బారావు అండ్ సన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం జరిగింది. 230 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి న్యాయమూర్తి నాగేశ్వరరావు విచ్చేసి ప్రారంభించారు. రెండు పోలియో చుక్కలు చిన్నారుల జీవితాన్ని కాపాడతాయని పేర్కొన్నారు. ప్రతీ కుటుంబంలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు శేష బ్రహ్మచారి, ఇంకొల్లు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు లక్ష్మీ నారాయణ, ఏఎన్ఎం కే.అరుణ, అంగన్‌వాడీ టీచర్ జీవరత్నం, ఆశా వర్కర్ జి. రమాదేవి, ఆయా పి. లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

### పల్స్ పోలియోకు వాసవి క్లబ్ ఒక స్టాల్ ఏర్పాటు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం శ్రీవాసవి క్లబ్ వారు గత 22 సంవత్సరా లుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా చిన్నారులకు ప్రభుత్వం ద్వారా సేవలను అందిం చేందుకు ఒక స్టాలు ఏర్పాటు చేశారు మానవసేవయే మాధవ సేవగా భావించిన త్రిపురాంతకం శ్రీ వాసవి క్లబ్ వారు వాసవి క్లబ్ సెంటర్ నేషనల్ గైడెన్స్ ప్రకారం ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం అందులో భాగస్వామిగా సేవ చేయడం ఎంతో గొప్పగా స్థానిక ప్రజలు వైద్య శాఖ అధికారులు అభినందనలు తెలిపారు.

### హనుమంతునిపాడులో పల్స్ పోలియో 97శాతం విజయవంతం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయం సావిత్రి రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. డాక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ మొత్తం 2500 మంది చిన్నారులు 97శాతం విజయవంతంగా పూర్తి అయిందని తెలియచేశారు. మంగళవారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మండలంలో ఘనంగా నిర్వహించాయి మండల కేంద్రమైన సంతమాగులూరు లో జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి వైసిపి సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పలు అభివృద్ధి పథకాలను చేపట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు జడ్పిటిసి ఆడవి శ్రీనివాసరావు గడ్డం సుబ్బారెడ్డి నర్సిరెడ్డి బండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నల్లూరి అంజయ్య నేటి తరానికి మార్గదర్శి




మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పేదల కొరకు జీవితాన్ని త్యాగం చేసిన ప్రముఖ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ నల్లూరి అంజయ్య నేటి యువతరానికి మార్గదర్శి అని సిపిఐ జాతీయ కార్యదర్శి రావుల వెంకటయ్య కొనియాడారు. ఆదివారం కొత్తపల్లి పంచాయతీ మారెళ్లగుంటపాలెంలో కొత్తూరి సుబ్బమ్మ పేరయ్య కమ్యూనిటీ హాల్లో సిపిఐ శత వార్షికోత్సవం నల్లూరి అంజయ్య శత జయంతి సభ జరిగింది. ఈ సభకు సీనియర్ నాయకులు ప్రకాశ్‌రావు అధ్యక్షత వహించారు. రావుల వెంకటయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అదే విధంగా రాష్ట్ర ప్రజానాట్య మండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలు పట్టివేత

బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీధి కుక్కలను మండల కేంద్రం బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు ఆధ్వర్యంలో గ్రామంలో వీధి కుక్కలను కార్మికులు చేత బంధించి బోనులు పెట్టి బంధించారు. పట్టుకున్న వీధి కుక్కలను అడవుల్లో వదిలిపెడతామని తెలిపారు. వాహన చోదకులు, పిల్లలు, వృద్ధులపై కుక్కలు దాడిచేసి గాయపరుస్తున్నాయని ప్రజల ఫిర్యాదుతో వీధి కుక్కలను బంధించారు. దీనిపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## 'మీకోసం' 1100 సేవలను వినియోగించుకోండి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన చీమకుర్తి





చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి 21వ నగరోత్సవం గోవింద నామస్మరణతో చీమకుర్తిలోని పురవీధులు మారు మ్రోగింది. శ్రీ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి మంగళ వాయిద్యాలతో, భారీగా బాణాసంచా కాలుస్తూ హరిహర క్షేత్రము నుండి బయలుదేరి మెయిన్ రోడ్డు, ఇసుక వాగు సెంటర్ లోని శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి గుడి ప్రక్కన శ్రీకృష్ణ మందిరం వరకు నగరోత్సవం కనుల పండువుగా కొనసాగింది. నగరోత్సవములో మహిళలు ప్రదర్శిం చిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషముగా ఆకట్టుకుంది. చిన్నారులు భక్తిశ్రద్ధలతో జ్యోతులను పట్టుకుని స్వామి వారి మీద భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి విశేషంగా గోవింద స్వాములు, అయ్యప్ప స్వాములు భవాని స్వాములు శివ స్వాములు సర్వ దీక్ష స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# రాష్ట్రస్థాయి బాలుర ఖోఖో విజేత ప్రకాశం



**మొదటి పేజీ తరువాయి** చిత్తూరు, శ్రీకాకుళం జట్లు పోటీ పడగా చిత్తూరు జట్టు శ్రీకాకుళం జుట్టుపై రెండు పాయింట్లు ఆదిత్యత సాధించి విజయ దుందుభి మోగించారు. అనంతరం జరిగిన బాలుర సెమీఫైనల్ మ్యాచ్లో చిత్తూరు విశాఖ పట్నం జట్ల పోటీ పడగా సమానమైన పాయింట్ సాధించడంతో ఇరుజట్లకి తృతీయ స్థానం లభించింది. అనంతరం జరిగిన ఫైనల్ మ్యాచ్లో కృష్ణ ప్రకాశం జట్టు పోటీ పడగా కృష్ణ జట్టు 18 పాయింట్లు సాధించగా, ప్రకాశం జట్టు 24 పాయింట్లు సాధించి విజయ దుందుభి మోగించారు. విజేతలకు రాష్ట్ర కోకో సంఘ అధ్యక్షులు బాచిన చెంచు గరటయ్య, ఖో ఖో ఫెరడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హనుమంతరావు లు షీల్డులను అందజేశారు. రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు విజేతగా ప్రకాశం జట్టు , ద్వితీయ బహుమతి కృష్ణ, తృతీయ బహుమతి చిత్తూరు, విశాఖపట్నం జట్టు అందుకున్నారు. బాలికలలో ప్రథమ బహుమతి చిత్తూరు, ద్వితీయ బహుమతి శ్రీకాకుళం, తృతీయ బహుమతి ప్రకాశం, విజయనగరం జట్లు అందుకున్నారు. బాలుర విభాగంలో బెస్ట్ ఆల్ రౌండర్ గా బాజీ (ప్రకాశం జిల్లా), బెస్ట్ డిపెండెర్ గా అజయ్ కుమార్ ( విశాఖపట్నం ), బెస్ట్ ఎటాకర్ గా భాస్కర్ ( కృష్ణాజిల్లా), బాలికల విభాగంలో బెస్ట్ ఆల్ రౌండర్ గా ఎం యువ శ్రీ (చిత్తూరు), బెస్ట్ డిపెండెర్ గా ఆర్ యశోద (ప్రకాశం), బెస్ట్ ఎటాకర్గా జి యామిని శ్రీ (శ్రీకాకుళం) బహుమతులు పొందారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ ఖో ఖో చరిత్రలో పంగులూరుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్నో రాష్ట్రీయ జాతీయ ఖో ఖో టోర్నమెంటులను నిర్వహించిన ఘనత పంగులూరు కి చెందుతున్నారు. ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలు అధిరోహించారన్నారు. ఖోఖో లో సీతారామరెడ్డి సేవలు ఎనలేనివి అన్నారు. క్రీడాకారులు పోరాట పటిమతో పోరాడి విజయం సాధించాలని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు ఎన్నో ప్రోత్సాహకాలను అందజేస్తుందని అన్నారు. ఖో ఖో లో ఉత్తమ సేవలు అందజేసిన పిడి సీతారామరెడ్డి, ఉషా రెడ్డి దంపతులను గరటయ్య ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే గరటయ్య ను రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఖో ఖో ఫెరడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి హనుమంతరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు వసంత రఘుబాబు, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, రోటరీఅధ్యక్షులు బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయిని రామారావు, జడ్పిటిసి రాయని వెంకట సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉషా రెడ్డి, యూనియన్ బ్యాంక్ సంఘ అధ్యక్షులు రాజేష్ ఖన్నా,బాచిన చౌదరి బాబు, జి చిన్న ఆది రెడ్డి, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూరుశాతం వ్యాక్సిన్ వేసేలా చర్యలు




**మొదటి పేజీ తరువాయి** కేంద్రం చాలా బాగుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఅన్ని రకాల వైద్య సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

**ఆరోగ్య కేంద్రం సందర్శన**

రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రైవేట్ హాస్పిటల్‌కు దీటుగా ఉందని ఇక్కడి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ఇక్కడే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అన్నా కీర్తన, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 'ఉగ్రన్న' మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



యువతను గెలుపు బాటలో నిలబెట్ట లంటే క్రీడలే సరైన మార్గమ న్నా రు. విజేతలకు ప్రథ మ

పామూరు, మేజర్‌న్యూస్: యువతను గెలుపు బాటలో నిలబెట్టేది క్రీడలే జీవితంలో విజయం సాధించాలంటే ముందుగా క్రమశిక్షణ, సహనం, పోరాటతత్వం ఇవన్నీ క్రీడల ద్వారానే అలవడతా యని టిడిపి ప్రకాశం లోక్‌సభ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా కనిగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉగ్రన్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం సాయంత్రం రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ఉగ్ర ప్రారంభించారు. క్రీడాకారులతో కలసి మైదానంలోకి దిగి ఉగ్ర నరసింహారెడ్డి బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి యువతకు ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ గ్రామీణ బహుమతి రూ.50వేలు, ద్వితీయ రూ.25వేలు, తృతీయ రూ.15వేలు, నాల్గవ బహుమతి రూ.10వేలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువత, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: జననేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాల మేరకు పిట్టలవానిపాలెం మండలంలోని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించి, బాణాసంచా కాల్చి తదుపరి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోనీ మండలంలోని వైసీపీ నాయకులు,సర్పంచులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతపై ఎస్సై అవగాహన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ సమీపంలో ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల చెత్తను, గ్లాసులు, కవర్లు తదితర వాటిని ఒక చోటకు చేర్చి దగ్ధం చేశారు. పరిసరాలు పరిశుభ్రతపై ప్రజలకు ఎస్సై అవగాహన కల్పించారు.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం: ఎంఈఓ రత్నం



కొమరోలు, మేజర్‌న్యూస్: పరిశు భ్రతే ఆరోగ్యానికి మూలం అని కొమ రోలు ఎంఈఓ2 బి వెంకటరత్నం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా విద్యార్థుల కోసం పాఠశాలలో చేపట్టిన ముస్తాబు అనే కార్యక్రమాన్ని కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రారంభించిన సందర్భంగా తెలియజే శారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రధానోపాధ్యా యులు శివనాగేశ్వరరావు అధ్యక్షత వహిం చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖ అధికారి- 2 బి.వి.వెంకటరత్నం మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని ఈరోజు ప్రతిష్టత్మకంగా తీసుకొని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అం దరూ ప్రతిరోజు విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు.



## సంపూర్ణ పోలియో నిర్మూలనే పల్స్‌పోలియో లక్ష్యం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సంపూర్ణ పోలియో నిర్మూలన లక్ష్యంగా జరుగుతున్న కార్యక్రమానికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం డాక్టర్ గ్లోరీ యానెట్ సొపాటి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ వైద్య సిబ్బంది ఏఎన్ఎం రఘు బాల మరియు ఆశ వర్కర్ నిర్మల, మీనా లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్వీడు చెర్లోపల్లిలోని గిరిజనుల కాలనీలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు రాయల్ గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దానియేలు సొసైటీ కార్యక్రమాల గురించి వివరించారు.

# ఘనంగా జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు





వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేమూరు నియోజ కవర్గంలోని అన్ని గ్రామాలలో ఒకే సారి రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. తొలుత డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. రచ్చబండ కార్యక్రమ ంలో భాగంగా వేమూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో వేమూరు నియోజకవర్గ సమ న్వయకర్త వరికూటి అశోక్ బాబు పాల్గొన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జగనన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడు తూ గ్రామాలలో ఎంతో కాలంగా పరిష్కారం చబడని పలు గ్రామ సమస్యల గురించి రచ్చబ ండ కార్యక్రమంలో ప్రజలను అడిగి తెలుసు కున్నారు. రానున్న రోజుల్లో జగన్నన్నను గెలిపిం చుకుని మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని అశోక్ బాబు తెలిపారు అనంతరం గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేసి జగనన్నకు శుభాకాంక్షలు తెలిపారు.



## పోలియో చుక్కల వేసిన మండల పార్టీ అధ్యక్షురాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పల్స్ పోలియో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ ఆదేశాలతో త్రిపురాంతకం టౌన్ లో ఆర్టీసీ బస్టాండ్ నందు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని 5 సం" లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన త్రిపురాం తకం మండల అధ్యక్షురాలు ఆళ్ల సుబ్బమ్మ ఆంజనేయ రెడ్డి .



## నిండు జీవితానికి రెండు చుక్కలు

దర్శి, మేజర్‌న్యూస్: పోలియో మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 21ని చేపట్టినటువంటి పోలియో దేగా ప్రకటించి 5సం॥ల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతో దర్శి మండలం రామచంద్రాపురం గ్రామంలో దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, హెల్త్ కోటేశ్వరమ్మ, సైదాసాని, అంగన్‌వాడీ కార్యకర్తలు దేవమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టిడిపి అధ్యక్షునిగా ఎమ్మెల్యే ఉగ్ర ఎంపిక పట్ల హర్షం





కనిగిరి, మేజర్‌న్యూస్: టిడిపి జిల్లా అధ్యక్షు నిగా కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసిం హారెడ్డిని నియమించినట్లు టిడిపి అధిష్టానం ఆదివారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో కని గిరి పట్టణంలోని టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అమరావతి గ్రౌండ్‌లో కేక్ కట్ చేసి పట్టణంలోని పలు సెంటర్లలో బాణా సంచా కాల్చి బైక్ ర్యాలీ నిర్వ హించారు. టిడిపి జిందాబాద్, డా.ఉగ్ర నరసిం హారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షు లు అచ్చాల రవి, పార్లమెంట్ అధికార ప్రతినిధి, తమ్మనేని వెంకట రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అహ్మద్, నాయకులు కొలిపర్తి మారుతి కుమార్, కొట్టే నాగప్రసాద్, బాలు ఓబులరెడ్డి, అంజినా యుడు, సంధాని, కె.సురేష్ పాల్గొన్నారు.



## నగరంలో జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు

నగరం, మేజర్‌న్యూస్: బడుగువర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు శ్రమించి, ఆర్థికంగా ఆదుకున్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి యని రేపల్లె నియోజక వర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నగరంలో జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి, అందరికీ పంచిపెట్టారు. జగన్మోహనరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నిజాంపట్నం కోటేశ్వరరావు, రేపల్లె నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పాగోలు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లుక్కా బాపనయ్య, నాయకులు డాక్టర్ రాజా, ఖాదర్‌వలి, ఆనంద్, బాబూరావు, వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మండలంలో పల్స్‌పోలియో



తర్లుపాడు, మేజర్, న్యూస్: మండలంలో ఆదివారంవిజయవంతంగాప్రారంభమైంది. మండల లోనిఅన్నిగ్రామాల్లో 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్ర మాన్ని వైద్యారోగ్య శాఖ సిబ్బందివిస్తృ తంగా నిర్వహించారు. తర్లుపాడు మండల కేంద్రంలో చిన్నారుల సౌకర్యార్థం మూడు ప్రత్యేక పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. బస్టాండ్ సెంటర్ మరియు ఇతర ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మండలంలోని ఐదేళ్లలోపుచిన్నారు లందరికీ 100% టీకా వేయడం. వైద్య అధికారులు, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ సిబ్బం ది ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.





# రైతన్నకు అండగా ప్రభుత్వం

'రైతన్న మీకోసం'లో ఎమ్మెల్యే కందుల

తర్లుపాడు, మేజర్‌న్యూస్:మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన 'రైతన్న - మీకోసం' కార్యక్రమం మండలంలో జోరుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, రైతులతో నేరుగా సంభాషిస్తూ వారి సాగు సమస్యలు, నీటి కొరత, పంటల పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. రైతన్న మీ కోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మార్కాపురం శాసనసభ్యులకు కందుల నారాయణరెడ్డికి ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలను కార్యాలయాల్లో కూర్చొని కాకుండా క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, రైతుకు అవసరమైన నీరు, విద్యుత్, విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధరలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు పశ్చిమ ప్రకాశంప్రాంతానికి చారిత్రక మైలురాయిగా మారిందని, జిల్లా కేంద్రంగా మార్కాపురం అభివృద్ధి చెందడం వల్ల రైతులు, పేదలు, యువతకు ప్రభుత్వసేవలు మరింత దగ్గరయ్యాయని, అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కాపురం మార్కెట్‌యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం.అనూష, విఆర్ఓడి.మస్తానయ్య, మండలపార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్, డైరెక్ట్, పి.గోపీనాథ్ చౌదరి, మాజీసర్పంచ్ జవాజి రామాంజనేయులురెడ్డి, ఈర్ల వెంకటయ్య, వేసాపోగు జాన్, గమ్మా కాశయ్య, కందుల చిట్టిబాబు, వెన్న.వెంకటరెడ్డి, చింతం గురయ్య, నాగం తిరుపతయ్య, మహబూబ్ వలి, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిజాన్ని నిర్భయంగా అందించే పత్రిక సూర్య

- కనిగిరి సోషల్ ఫారెస్ట్ పార్కులో నేటి దినపత్రిక 'సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర
- నిజమైన వార్తలే ప్రజాస్వామ్యానికి బలం

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజలకు నిజాన్ని నిర్భయంగా అందించే పత్రిక సూర్య అని టిడిపి ప్రకాశం లోక్‌సభ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కనిగిరిలోని సోషల్ ఫారెస్ట్ పార్క్‌లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సూర్య జిల్లా బ్యూరో చీఫ్ గొట్టిపాటి నాగేశ్వరరావుతో కలిసి సూర్య2026 క్యాలెండర్‌ను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు.ప్రజల సమస్యలు ప్రభుత్వ కార్యక్రమాలను వాస్తవికంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మీడియా అనేది కేవలం సమాచార వాహకం మాత్రమే కాకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించే శక్తిగా ఉండాలని ఉగ్ర స్పష్టం చేశారు. ఆ బాధ్యతను సూర్య పత్రిక నిబద్ధతతో నిర్వర్తిస్తుందని ప్రశంసించారు. సూర్య క్యాలెండర్ ప్రజలకు దిశానిర్దేశం చేసేలా ఉండటంతో పాటు, నూతన సంవత్సరంలో ప్రజాసేవకు ప్రేరణనిస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్య యాజమాన్యానికి, ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, సూర్య రిపోర్టర్ పామూరు, కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల సూర్య రిపోర్టర్లు ఉప్పుగండ్ల రమేష్, తిరుపతయ్య, బాల బాదుల్లా, నరసింహారావు, టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, రాచమళ్ల శ్రీనివాసులరెడ్డి, ముత్యాల వెంకట సుబ్బారెడ్డి, కనిగిరి సీఐ యు.శ్రీనివాసులు, ఎస్సై కె.మాధవరావు, టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పార్టీలకతీతంగా గొట్టిపాటి లక్ష్మీ దంపతులను సన్మానించిన ప్రజలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులను మారెళ్ళ ప్రజలు పార్టీలకతీతంగా ఘనంగా సన్మానించారు. మారెళ్ళ జమ్మల మడక మధ్యలో గల ఈదర వాగుపై నూతన చాప్ట నిర్మాణానికి గొట్టిపాటి లక్ష్మి రూ.28లక్షల నిధులను మంజూరు చేయించారు. మారెళ్ల నుండి భట్లపల్లి వరకు రోడ్ పూర్తిగా దెబ్బతిని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సమస్యను గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి ఆయా గ్రామాల ప్రజలు తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారు. మారెళ్ళ ప్రజలు శనివారం నరసరావుపేటలోని డాక్టర్ లక్ష్మీనివాసంలో గొట్టిపాటి లక్ష్మిని డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టిడిపి అధ్యక్షులు మట్టా సుబ్బారెడ్డి, మండలసిపిఐ కార్యదర్శి సుంకర అంజిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు వాకా బ్రహ్మ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు గార్లపాటి కృష్ణ, శ్రీను, ఆరేళ్ల గ్రామ ప్రజలు పాల్గొని గొట్టిపాటి లక్ష్మీ దంపతులను సన్మానించారు.

## తేనేటి విందులో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రాచర్ల రొడ్డులో టీడీపీ నాయకులు అబ్బు ఓబయ్య నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. విందులో పాల్గొన్న అనంతరం నాయకులతో కాసేపు ముచ్చటించారు.



# మత్తు పదార్థాల నియంత్రణే లక్ష్యం

ఒంగోలు రైల్వే స్టేషన్, రైళ్లలో పోలీసులు తనిఖీలు

రైలులో సుమారు 7 కిలోల గంజాయి స్వాధీనం



ఒంగోలు, మేజర్‌న్యూస్: గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో ఒంగోలు రైల్వే స్టేషన్, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఇతర సిబ్బంది కలిసి మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీ సహాయంతో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను సమగ్రంగా పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలప్పుజా ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి సింగరాయకొండ వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 07 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 1. సర్వంలయ్య (24) జార్ఖండ్ రాష్ట్రం. 2.మిస్కర్మ గౌరవ్ (22) బీహార్ రాష్ట్రం. 3.శరవణ్ లయ్య (31) జార్ఖండ్ రాష్ట్రం. 4)మంతు మాంఝీ,(29) జార్ఖండ్ రాష్ట్రం. 5. ప్రకాష్ మిర్ధా,(28) జార్ఖండ్ రాష్ట్రం. అనే ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జి.ఆర్.పి పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శివరామయ్య, సుదర్శన్, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రకు అభినందనలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షు లుగా నియమితులైన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి హార్దిక శుభాకాంక్షలును డాక్టర్ లక్ష్మి తెలిపారు. జిల్లా పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపి, ప్రజాసేవలో విశిష్ట పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, మీ నాయకత్వంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి డాక్టర్ లక్ష్మి ఆకాంక్షించారు.

## ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబును కలిసిన బిజేపి నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో జరుగుతున్న ఏబివీపి మహా సభలకు హాజరైయ్యేందుకు ఒంగోలుకు విచ్చేసిన ఒరిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబుకు బిజేపి జిల్లా నేతలు సాదర స్వాగతం పలికారు. ఒంగోలులోని విష్ణు ప్రియ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులుతో పాటు నేతలు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు.





## ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పిన్నక శ్రీకాంత్ సంతనూతలపాడు నియోజకవర్గ నూతన తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఒంగోలులోని కొండేపి శాసనసభ్యులు బీఎన్ విజయ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట గ్రామ, మండల నాయకులు సెల్వం, కనగాల శ్రీనివాసరావు, బెల్లం శ్రీను, జేసిబి కృష్ణ, శ్యాం పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్ళూరు మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అమ్మవారి పూజారి మెట్టెల బాలరాజు యాదవ్ అమ్మవారిని నిమ్మకాయ దండలతో పట్టు వస్త్రాలతో పూలదండలతో ప్రత్యేక అలంకరణ చేశారు ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ ప్రకాష్ రావు పంతులు అమ్మవారికి పసుపు కుంకుమ గంధమ అర్చన నిర్వహించారు. వచ్చిన మహిళా భక్తులు అమ్మవారికి పొంగల్ పెట్టి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారి నారాయణ రెడ్డి రికార్డ్ అసిస్టెంట్ కాటూరి ప్రసాద్ అన్ని ఏర్పాట్లు చేశారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా సమైక్య సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని సూర్యలంక రోడ్ లోని అటవీశాఖ నగరవనంలో సంస్థ చైర్మన్ డాక్టర్ బి .శరత్ అధ్యక్షతన ఆదివారం యోగా కార్యక్రమం ద్వారా ప్రారంభమై, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ముగిసినది. సంస్థ చైర్మన్ డాక్టర్ బి .శరత్ బోస్ యోగా కార్యక్రమాలు ప్రతి మనిషిలో శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందే విధంగా సహకరిస్తాయని, ప్రతిరోజు యోగా చేసి, సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కోరినారు. పర్యావరణ పరిరక్షణలో సంస్థ అనేక కార్యక్రమాలు చేస్తున్నాయని అన్నారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ డాక్టర్ గోపాలం. శివన్నారాయణ పాల్గొని ,నేడు వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందిందని శాస్త్రీయ దృక్పథంతో ప్రతి ఒక్కరూ ఆలోచించి, మూఢనమ్మ కాలను విస్మరించి, సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమాజం నాకు ఏమి ఇచ్చిందని కాకుండా సమాజానికి మనం ఏం చేస్తున్నామని అనే మంచి సంకల్పంతో ముందుకు వెళ్లినట్లయితే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని అన్నారు అటవీ శాఖ ఉపం రేంజ్ అధికారి ఎర్రగొర్ల బాలకృష్ణ మాట్లాడుతూ పర్యావ రణ పరిరక్షణలో మొక్కలు నాటుట ప్రధానమైన కార్యక్రమం అని మొక్కలు నాటి వాటిని సం రక్షించే వారికి మొక్కలు ఉచి తంగా అందజేస్తామని సూర్యలంక పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించుకోకుండా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కు సాధనకు కృషి చేయాలని కోరినారు. పర్యావరణ. కార్యక్రమం లో సంస్థ గౌరవ అధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, కోశాధికారి సిహెచ్. కేశవులు, జాయింట్ సెక్రెటరీ సూరిబాబు, ఆర్ట్స్ కాలేజీ విశ్రాంత అధ్యాపకులు, సంస్థ ఉపాధ్యక్షులు జి. శాంతారామ్, అల్లాడి రవికుమార్ , సంస్థ సభ్యులు జోత్స్న, సింగారావు, సిహెచ్ కోమల, మంజులత, శ్రీలక్ష్మి అనంత కుమారి, శ్రీదేవి, మూర్తి, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.



## వేటపాలెం మండల రజక అభివృద్ధి సంఘం సమావేశం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలంలో రజక అభివృద్ధి సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం రావూరి రోడ్డు సమీపంలోని రైస్ మిల్ వద్ద ఘనంగా నిర్వహించినట్లు సంఘం చైర్మన్ కే. కోటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల రజక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.సమావేశంలో సంఘ సభ్యులు ఐకమత్యంతో ముందుకు సాగాలని, రజక సమాజానికి ఎదురవుతున్న సమస్యలను సమిష్టిగా పరిష్కరిం చుకోవాల్సిన అవసరం ఉందని చైర్మన్ కోటేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నూతన కార్యవర్గ ఎంపికలో అధ్యక్షులుగా వసంత చెన్నయ్య, ఉపాధ్యక్షులుగా చందలూరి సీతారామయ్యతో పాటు మరి ముగ్గురు, సెక్రటరీగా పూరి మెట్ల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలుగా భీమవరపు సురేష్‌తో పాటు మరి ముగ్గురు, ట్రెజరర్‌గా స్వర్ణ వీరరాఘవులు ఎంపికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా కేదార బాబురావు, భీమవరపు సుబ్బారావు, గౌరవ సలహాదారులుగా రావూరి ఆంజనేయ ప్రసాద్, తురకపల్లి శ్రీనివాసరావు, నాగండ్ల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.



## చిన్నారులకు పోలియో దూరం చేయటం కోసమే పల్స్ పోలియో

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సంపూర్ణ పోలియో నిర్మూలన లక్ష్యంగా ఆదివారం జరుగుతున్న కార్యక్ర మానికి శాసనసభ్యులు వేగేశన నరేద్ర వర్మ ఆదేశాల ప్రకారం బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నిజామ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత ఉండాలని ముఖ్య ఉద్దేశంతో పోలియో నిర్మూలనలో కీలక మైన పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 1995 లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి జునైడ్, మండల మైనారిటీ నాయకులు సలీం,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఫ్రెండ్స్ యూత్ ఆర్థిక సాయం



బాపట్ల, మేజర్‌న్యూస్:పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధురాలికి ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్గనైజేషన్ కోశాధికారి జోగి సువర్ణరాజు అన్నారు. బాపట్ల పట్టణం శారదాపూరి కాలనీకి చెందిన కలవకొల్లు వెంకటలక్ష్మి అనే వృద్ధురాలు పక్షవాతంతో బాధపడుతుండడంతో వైద్య ఖర్చులకోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ ఎటువంటి జీవనాధారం లేక ఇబ్బందులు పడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా ఎన్నో సమస్యలు పడుతున్న వృద్ధురాలికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఈ వృద్ధురాలికి సహాయం అందించడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని ఆర్గనైజేషన్ సభ్యులకు ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ఆమోదం తెలిపినందుకు వారి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బతుకులు సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ, పెద్దమల్లు శ్రీకాంత్, బండ్రెడ్డి అంకమ్మరావు,సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నిజాంపట్నంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేపల్లె నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఈవూరి గణేష్ హాజరయ్యారు. తొలత దివంగత నేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి వైఎస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవూరి గణేష్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన నాయకుడు వైఎస్ జగన్ అని కొనియాడారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత రంగాల్లో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చాయని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న నాయకుడిగా వైఎస్ జగన్ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త చిమట బాలాజీ, వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిత్రాల ఓబేదు, వైఎస్‌ఆర్సిపి రేపల్లె టౌన్ కన్వీనర్ కర్రేటి శేషగిరిరావు నిజాంపట్నం మండల వైసీపీ ఉపాధ్యక్షుడు వి.పూర్ణచంద్రరావు, నిజాంపట్నం టౌన్ వైసీపీ కన్వీనర్ అజీమ్ బేగ్, కేసన శంకర్రావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో 92 శాతం విజయవంతం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో 92 శాతం విజయవంతం చేశారన్నారు. 20 కేంద్రాల్లో 1800 మంది చిన్నారులను గుర్తించారు. సంతనూతలపాడు ప్రభుత్వ హాస్పటల్ వద్ద ఎంపిడిఓ డి.సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబులు చిన్నారులకు పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 22, 23 తేఈల్లో వైద్య సిబ్బంది ఇంటింటా పర్యటించి లక్ష్యాలను సాధించనున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుధామణి, వైద్యులు, నాగరాజు, సిహెచ్‌ఓ మాధవరావు, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యాన గురువు మద్దినేని ఆదినారాయణ మృతి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్:ఇంకొల్లుకు చెందిన ధ్యానగురువు మద్దినేని ఆదినారాయణ (82) మృతి చెందారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటి ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు శ్రీ సుభాష్ పత్రీజీ ప్రియ శిష్యుడుగా ఆదినారాయణ మన్ననలు పొందారు. దేశవ్యాప్తంగా ధ్యాన ప్రచారం, శాకాహార ప్రచారం చేయటంలో ఆదినారాయణ కృషి ఎనలేనిది. ఆయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆదినారాయణ అంతిమయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదినారాయణ మృతికి ప్రముఖ ధ్యాన గురువు షేక్ సుబాని, దోగిపర్తి సుబ్బారావు, అనంతలక్ష్మి, పలువురు గ్రామ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు.



## సంపూర్ణ పోలియో నిర్మూలనే లక్ష్యం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సంపూర్ణ పోలియో నిర్మూలన లక్ష్యంగా ఆదివారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో పోలియో కార్యక్రమం నిర్వహించారు. పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత దేశంగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశంతో కార్యక్రమాల్ని చేపట్టినట్టు ఆయన అన్నారు. భారతదేశంలో పోలియోపై పోరాటంలో ఒక ముఖ్యమైన అడుగు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వేసింది అన్నారు కావున ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత దేశంగా చేసుకుందామని, చూసుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారుల ఆరోగ్యానికి రక్షణ మెట్లు అని ఫైబర్ బోట్లు అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిజాంపట్నం లోని మోగదారమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాన్ని ఆయన ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




## మండల పరిధిలో పోలియో చుక్కల కార్యక్రమం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో ఆదివారం ప్రభుత్వం చేపట్టిన పోలియో చుక్కలు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మండల పరిధిలో యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు. మండలంలోని పెదపులివర్రు సచివాలయ పరిధిలో గుత్తవారి పాలెం మండల పరిషత్ స్కూల్ నందు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వెల్లటూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ అబ్రహం లింకన్ అధ్యక్షతవహించగా ముఖ్యఅతిథిగా భట్టిప్రోలు మండల అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు. ఎంపీడీవో ఎస్ వెంకటరమణ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వారు సందర్భంగా మాట్లాడుతూ దీనివలన అంగవైకల్యంను నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం ఉషారాణి అంగన్వాడీ కార్యకర్తలు జి రాజ్యలక్ష్మి,విజయ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రహదారుల వెంబడి మద్యం తాగరాదు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ వేములపాడు రోడ్డు మార్గంలో మద్యం సేవించే వారికి అవగాహన కల్పించి వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుట వలన ప్రమాదాలు గురవుతున్నాయని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొంది హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం డ్రింకింగ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఈ-చలానా రాశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు, వాహనదారులు పాల్గొన్నారు.



## ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయం సావిత్రి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుగులు పెట్టాలంటే ఒక్క జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గాయం బలరాం రెడ్డి, అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ గురుప్రసాద్, బిసి సెల్ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య, వెంకట కాశయ్య, మహిళా అధ్యక్షురాలు డా.కస్తాల బేబి, వైస్ యంపిపి రుద్రపాటి శోభా, ఎంపిటిసిలు రుద్రపాటి శోభరాజు, టి.తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## చేజర్ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను ఎంజి రోడ్డు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు సందర్భంగా 53 కేజీల బర్త్‌డే కేకును వైఎస్ఆర్సీపి అభిమానులు పట్టణ నాయకులు కార్యకర్తలు మధ్య కట్ చేశారు. పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చారు వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కోనారఘుపతి హాజరై కేక్ కట్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది మన ప్రభుత్వమే ఎవరో ఆదార్యపడవద్దని, నిరుత్సాహపడవద్దని వారికి ధైర్యాన్ని ఇచ్చారు.

## జగన్ పుట్టినరోజు వేడుకలు



చిన్నగంజాం, మేజర్ న్యూస్ : వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని మున్నం వారిపాలెం నందు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఇ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఇ కార్యక్రమంలో సూరిన రంగారెడ్డి,బోగిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి,జి.శివరెడ్డి,రమణారెడ్డి,సంబయ్య,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు నగరం కళాశాలలో రాజేశ్వరి రామకృష్ణన్ ద్వితీయ వర్ధంతి



నగరం, మేజర్‌న్యూస్ : ఓ ఉన్నత సంప్రదాయ కుటుంబంలో జన్మించి తండ్రి లాలనలో పెరిగి, విద్య ద్వారా మానవ వికాసం సాధ్యమని నమ్మి, చిన్నవయసులోనే అనేక జీవిత సవాళ్ళను ఎదుర్కొని, ఎన్నో సంస్థలకు నాయకత్వం వహిస్తూ మహిళా మార్గదర్శిగా నిలిచిన స్వర్గీయ రాజేశ్వరి రామకృష్ణన్ ద్వితీయ వర్ధంతి నేడు అనగా సోమవారం మండల కేంద్రమైన శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నిర్వహించనున్నారు. ఈమె తండ్రి స్వర్గీయ వెలగపూడి రామకృష్ణ పల్లె తల్లి ఒడిలో పెరిగి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత విద్యకై విదేశాలకు వెళ్ళి ఐ.సి.ఎస్. (నేటి ఐ.ఏ.ఎస్.) పట్టా పొంది ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ రాజీనామా చేసి, వ్యాపార రంగంలో ప్రవేశించి, రాజీలేని పోరాటంతో ఎన్నెన్నో పరిశ్రమలను స్థాపించిన విజనరీ దక్షిణ భారత దేశపు పారిశ్రామిక దిగ్గజంగా నిలిచారు. తాను పుట్టిన ప్రాంతాన్ని దేశ పారిశ్రామిక పటంలో ఉంచాలన్న సంకల్పం తో 1956లో నగరంలో పంచ దార ఫ్యాక్టరీని స్థాపించినప్పటికీ, కొన్ని కారణాలతో ఈ పంచదార కర్మాగారం పశ్చిమ గోదావరి జిల్లా, చాగల్లుకు తరలించటంతో, ఖాళీగా వున్న భవనాలు, స్థలంలో ఈ ప్రాంత ప్రజలకు జీవిత కాలం ఉపయోగపడే విద్యాలయాన్ని స్థాపించాలని నిర్ణయించి, కార్యరూపం దాల్చకుండానే రామకృష్ణ కన్ను మూశారు. తన తండ్రి చివరి కోర్కెను తీర్చేందుకు రాజేశ్వరీ రామకృష్ణన్ నడుంబిగించి కళాశాల అభివృద్ధికై కె.సి.పి. సంస్థల నుండి ఉయ్యూరు, చాగల్లు, రాయగడ, జైపూర్ షుగర్స్ నుండి నిధులను సమకూర్చుకొని, ఆమె తమ్ముడు లక్ష్మణదత్ సహకారంతో కళాశాలలో భవనాలను నిర్మించారు. రేపల్లె విద్యాభివృద్ధి సంఘం శాశ్వత అధ్యక్షురాలుగా, రేపల్లెలోని ప్రముఖ వైద్యులు డా॥ నాదెండ్ల వెంకట కృష్ణారావు సెక్రటరీ, కరస్పాండెంట్‌గా 1969లో శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలను ప్రారంభించారు. ఆమె జీవించి ఉండగానే కుమారుడు డా॥ ఎస్.ఆర్.కె. ప్రసాద్ కళాశాల బాధ్యతలను చేపట్టి సమర్థవంతంగా నిర్వహిస్తూ 1921లో కాలం చేయగా, ఆయన కుమార్తె నందితకు కళాశాల బాధ్యతలు చేపట్టారు. నగరం చుట్టుప్రక్కల గ్రామాలన్నీ మధ్య తరగతి రైతు కుటుంబాలు. విద్యాభివృద్ధికి నోచుకోని వెనుకబడిన గ్రామాలు కావటంతో విద్యాభివృద్ధికై తగు సూచనలు చేస్తూ ఉండేవారు. ఒకప్పుడు కళాశాల విద్య కోసం దూరప్రాంతాలకు వెళ్ళాల్సివచ్చేది. ఈ కళాశాల స్థాపన తర్వాత చుట్టుప్రక్కల గ్రామాల్లో, ప్రతి ఇంటిలో విద్యా కుసుమాలు పుష్పించాయి. ముఖ్యంగా ఆడపిల్లలను దూర ప్రాంతాలకు పంపి చదివించుకోలేని, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు ఈ కళాశాల ఓ వరప్రసాదినిగా మారింది. కళాశాల కారణంగా చుట్టుప్రక్కల గ్రామాలు పరివర్తన చెంది అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి.

## ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన




బాపట్ల, మేజర్‌న్యూస్: యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 28వ ఉచిత మెగా వైద్య శిబిరంకు ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు యజ్ఞహాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. ఈ వైద్య శిబిరం పెద్దగోళ్ళపాలెం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజల కోసం ఏర్పాటు చేయగా, 200 మందికి పైగా రోగులు హాజరై వివిధ విభాగాలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ శిబిరంలో పాల్గొన్న రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచన మేరకు ఉచిత మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహ కులు తెలిపారు. అలాగే ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వంలోని ఆరోగ్య భీమా పథకాల వివరాలను కూడా తెలియజేశామని చెప్పారు.ఈ వైద్య శిబిరంలో డా. యజ్ఞ శ్రీకాంత్,డా. మాధవి బెల్లంకొండ,డా. టీ. పవన్ కుమార్,డా. ఉపేంద్ర చౌదరివైద్య సేవలు అందించి ప్రజలకు చికిత్సలు చేశారని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తామని యజ్ఞ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది.

# వాడవాడలా పల్స్‌పోలియో చుక్కలు



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పల్స్ పోలియో సందర్భంగా ఇంకొల్లు మండలంలో వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2,892 మంది పిల్లలకు గాను 2,599 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 89.96% సాధించామని మండల వైద్యాధికారిణి డాక్టర్ అంజలి తెలిపారు. మరో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను పట్టుకుని వాళ్లకు పోలియో చుక్కలు వేసి నూరు శాతం సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. రోటరీ ఇంకొల్లు వారు తరపున వి రాఘవరెడ్డి, . కె శ్రీనివాసులు తదితరులు సహాయ సహకారాలు అందించారన్నారు.

## ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు



వేటపాలెం మేజర్‌న్యూస్ : ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్క లు వేయించాలని వేటపాలెం ఎంపీడీవో రాజేష్‌బాబు అన్నారు. ఆదివారం కొత్తపేట గ్రామ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారు లకు పోలియో చుక్కలు వేశారు. పోలియో వ్యాధి బారిన పడకుండా చిన్నారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండల బి సి సెల్ అధ్యక్షులు వాకా చిరంజీవి జన్మదిన వేడుకలు ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ లు



చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీస్సులను అందించారు. అనంతరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ పంతాన్ని సాయికుమార్, దేవగిరి రవి, గోగినేని శ్రీనివాసరావు ఐటీడీపీ అధ్యక్షులు బొర్రా సూర్యరాజు సొంటి శ్రీనివాసరావు, రేపల్లె పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు సుబ్బు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, సాయి, మాధవ తదితరులు కార్యాలయంలో కేక్ కట్ చేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు.



## చదరంగం పోటీల్లో వేటపాలెం విద్యార్థికి ప్రథమ బహుమతి

వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల స్పోర్ట్స్ లీగ్ (సిఎస్-ఎల్) సీజన్-1 ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ కార్యక్రమంలో భాగంగా జరిగిన చదరంగం పోటీలలో వేటపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి గుగ్గిలం సుశాంత్ చక్రి ప్రథమ బహుమతి సాధించారు.వేటపాలెం జెడ్పి జి హెచ్ హై స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న సుశాంత్ చక్రి ప్రతిభ కనబరిచి ఈ విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.రోటరీ క్లబ్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో చీరాల సీఐ సుబ్బారావు ఆయన చేతుల మీదుగా విజేతకు ప్రథమ బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



రేపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని సంక్షేమ పదవుల నడిపి పేద బదుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన ఏకైక వ్యక్తి మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ అన్నారు ఆదివారం వైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు పురస్కరించుకొని పట్టణంలోని న్యూ అభ్యుదయ సేవా సంఘంలో చిన్నారులతో కేక్ కట్ చేసి జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో అనాధ ఆశ్రమంలో చిన్నారులకు విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మదన్ మాట్లాడుతూ పేదల పెన్నిధి,సంక్షేమ సారధి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్వయంకృషితో అతి చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రతి గడపకు చేరేలా సుపరిపాలన అందించారని రాబోవు రోజుల్లో మరల ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మన అందరి మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిత్రాల ఓబెద్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పీట మోహన్ కృష్ణ, జిల్లా జనరల్ సెక్రెటరీ లుక్కా బాపనయ్య, యార్లగడ్డ రమేష్,పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు అలా రాజ్ పాల్,నాగిశెట్టి పవన్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాలుర వసతి గృహంలో మానసిక ఆరోగ్య అవగాహన

రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థుల మానసిక ఆరోగ్యం భావోద్వేగ స్థిరత్వాన్ని బలోపేతం చేసుకోవాలని జిల్లా కెరీర్ గైడెన్స్ మానసిక ఆరోగ్య కౌన్సిలర్ పి ఉమాదేవి సూచించారు. ఆదివారం సమగ్ర శిక్ష -ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రేపల్లెలోని బి.సి. సంక్షేమ బాలుర కళాశాలవసతి గృహంలో, విద్యార్థుల మానసిక ఆరోగ్యం భావోద్వేగ స్థిరత్వాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో నేడు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మానసిక ఆరోగ్యం ప్రాధాన్యత, ఆలోచనలు-భావోద్వేగాలను నియంత్రించుకోవడం, ఒత్తిడిని సానుకూలంగా ఎదుర్కొనే మార్గాలపై కళాశాల విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ బి.సి. సంక్షేమ అధికారి బి. నాగేశ్వరరావు, సంక్షేమ అధికారి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

వేమూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత సమాజం ఏర్పాటుకు చేస్తున్న కృషికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ కోరారు. ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ను నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా వేమూరు నియోజకవర్గం లోని కుచ్చళ్ళపాడు గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని అనూరాధ ప్రారంభించారు. దివ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,ఆశ వర్కర్ సుజాత,అంగన్వాడి వర్కర్ అనసూయమ్మ, వెంకాయమ్మ, మరియు జన సైనికులు తాడికొండ వినోద్,గాజుల శీను,సోమరౌతు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల వార్షిక ఆత్మీయ సమ్మేళనంలో తాండ్ర



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పాండురంగాపురం సముద్రతీరాన బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ సైనికుల కుటుంబ సభ్యుల తో ఆదివారం జరిగిన వార్షిక ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని శుభా కాంక్షలు తెలియ జేసి, బాపట్ల నియోజకవర్గ, జిల్లా మాజీ సైనికుల తో ను కుటుంబ సభ్యులతోను పలు అంశాలపై ముచ్చటించారు. బాపట్ల అసోసి యేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి సారధ్యం లో మాజీ సైనికుల పిల్లలతో సహా కుటుంబ సభ్యులకు అనేక క్రీడా సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. బాపట్ల అసోసియేషన్ వారు గడుపుకునే సాంప్రదాయాన్ని అత్యంత అద్భుతంగా ఏర్పాటు చేసిన బాపట్ల అసోసియేషన్ సభ్యుల కు అభినందనలు తెలిపారు. కష్టసుఖాలలో ఇదే విధంగా ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ ఐక్య తను కలిగి ఉండాలి అని సూచించారు. కార్య క్రమంలో రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, నిజాంపట్నం అసోసియేషన్ ప్రతినిధి నాగరాజు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు మాధవీలత, డి వెంకటేశ్వర్లు, రుక్మద రరావు, షేక్ కరిముల్లా, ఖలీల్, బసివి రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, వల్లూరి భావన్నారా యణ, వుడా నాగరాజు, శ్రీమతి తిరుపతమ్మ, కృష్ణకు మారి, మొదలగు మాజీ సైనికులు మరి యు కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉత్సాహంగా క్రాస్ కంట్రీ పోటీలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కడవకుదురు జెడ్పీ హైస్కూలు అవరణలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీల నందు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు బాలుర అండర్-16 విభాగంలో జి.బాల సాయి మణిదీప్,వి.వెంకట చరణ్,డి.వెంకట శరత్ కుమార్,వీర శివ కుమార్ రెడ్డి, బాలికల అండర్-16 విభాగంలో బి.వసంతి, డి. సింధు, ఎం.శ్రీజ హర్షిని, కే.మానస, కే.మరియమ్మ,ఎం. అక్షయ,అండర్-18 బాలికల విభాగంలో ఏం లీలా ప్రావళ్ళిక,అండర్-18 బాలుర విభాగంలో సతీష్ ,అండర్-20 బాలుర విభాగంలో జి.కృష్ణ,వి.ప్రజ్ఞ మనోహర్, డి.శివ గణేష్ రెడ్డి, పి.వినయ్ కుమార్ రెడ్డి, ఎం.నాగ వెంకట గణేష్,షేక్.కరిముల్లా పురుషుల విభాగంలో ఎస్.కిరణ్ లు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఎమ్.వెంకట్ రెడ్డి తెలిపారు.ఎంపికైన 18మంది క్రీడాకారులు డిసెంబర్ 24న కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో ప్రతినిధ్యం వహిస్తారని వారు తెలిపారు.ఇ కార్యక్రమంలో బి.స్వామిరెడ్డి ,కోచ్ అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. క్రిస్మస్ గిఫ్ట్, న్యూ ఇయర్ గిఫ్ట్ల పేరుతో వచ్చే అపరిచిత లింక్‌లు, APK ఫైల్‌లను క్లిక్ చేయవద్దని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. ఇవి సైబర్ నేరగాళ్ల చేత బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడానికి ఉపయోగించబడవచ్చని ఆయన తెలిపారు. తెలియని లింక్‌లు, APK ఫైల్‌లు క్లిక్ చేయవద్దని, OTP, PIN, CVV బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోకూ దదని, QR కోడ్‌లు, UPI అభ్యర్థనలపై అప్రమత్తంగా ఉండాలని, రెండు దశల ధృవీకరణ (2FA) ప్రారంభించాలని, మరియు యాంటీ వైరస్ అప్లికేషన్ ఉపయోగించి, ఏదైనా సైబర్ మోసం ఎదురైతే www.cybercrime.gov.in లేదా 1930 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ తెలిపారు

## రైతులకు మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాలి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాలని రైతు సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇంకొల్లు యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం మండల రైతు సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పప్పు దినుసులు పంటలు పండించేందుకు ప్రోత్సాహకం ప్రకటించినప్పటికీ పండించిన రైతులు వాటిని అమ్ముకోలేక సతమతమవుత న్నారన్నారు. కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర కూడా వారికి లభించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల చివరకు పప్పు దినుసులు సాగు చేసే రైతులకు కూడా నష్టాలపాలై అప్పుల పాలయ్యారని తెలిపారు . ప్రస్తుతం మొక్కజొన్నలు ధరచూసుకుంటే మద్దతు ధరవై నాలుగు వందల క్వింటాలు ఉన్నప్పటికీ వ్యాపారులు 1700 నుంచి 1800కే ఖరీఫ్ మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి టి రామారావు మాట్లాడుతూ మినుములు కందులు , పెసలు ప్రభుత్వ మద్దతు ధర 8000 పైన ఉన్నప్పటికీ ప్రస్తుతం వాటిని వ్యాపారులు 6000కే క్వింటాలు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం మద్దతు ధరకైనా రైతుల వద్ద ఉన్న శనగలు, మినుములు, పెసలు మరియు కందులు కొనుగోలు చేసేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## వేడుకగా క్రిస్మస్ పాటల ఆరాధన

రేపల్లె, మేజర్‌న్యూస్: చిన్నతనం నుంచి క్రీస్తు బోధనలను పాటలను పాడడం ద్వారా మంచి మేధస్సు పెరుగుతుందని క్రీస్తు ప్రార్ధన మందిరం కాపరి అలా మేషక్ సూచించారు. ఆదివారం పట్టణంలోని 5వ వార్డులోని కీర్తిశేషులు అలా పాల్ పున్నయ్య ఆవరణలో గల క్రీస్తు ప్రార్ధన మందిరంలో వేడుకగా క్రిస్మస్ పాటల ఆరాధన చర్చి విద్యార్థిని విద్యార్థులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపరి ఆలా మాట్లాడుతూ సండే స్కూల్ పిల్లలు కంఠత వాక్యాలు పాటలు పాడటం ద్వారా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసి ఇంకా ఆత్మీయంగా అభివృద్ధి పథంలో నడవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సండే స్కూల్ పిల్లలు క్రీస్తు జన్మదిన కంఠత వాక్యాలు పఠించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక గీతాలు ఆలపించారు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక క్రీస్తు ప్రార్ధన మందిరం కాపరి ఆలా మేషక్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్ సందేశం అందించారు. పలువురు క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం క్రిస్మస్ బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో సండే స్కూల్ టీచర్స్ లావణ్య, మౌనిక, ఐశ్వర్య, సంఘస్తులు పాల్గొన్నారు.



## చీరాలలో జగన్ జన్మదిన వేడుకలు

చీరాల మేజర్‌న్యూస్:చీరాల మోహన్ థియేటర్ సమీపంలో వైఎస్ఆర్సిపి అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సి పి రాష్ట్ర కార్యదర్శి కబీర్, మైనార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, జిల్లా కార్యదర్శులు షేక్ సుభాని, షేక్ సలాం, సయ్యద్ నాగూర్, షేక్ మస్తాన్, షేక్ మౌలాలి, షేక్ గౌస్ బాషా, ఎస్.జె. చిరంజీవి, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం



రేపల్లె , మేజర్‌న్యూస్: రేపల్లె ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 161 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారని సిడిపిఓ మారు పూడి సుచిత్ర తెలిపారు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి అనంతరం మాట్లాడుతూ పట్టణంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నఫిక్ హెల్త్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి,ఐసిడిఎస్ సూపర్వైజర్లు హిమబిందు, రాధికా, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: జననేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాల మేరకు పిట్టలవానిపాలెం మండలంలోనీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించి, బాణాసంచా కాల్చి తదుపరి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోనీ మండలంలోని వైసీపీ నాయకులు,సర్పంచులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ పోలియో నిర్మూలనే పల్స్‌పోలియో లక్ష్యం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సంపూర్ణ పోలియో నిర్మూలన లక్ష్యంగా జరుగుతున్న కార్యక్రమానికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ వైద్య సిబ్బంది ఏఎన్ఎం రఘు బాల మరియు ఆశ వర్కర్ నిర్మల, మీనా లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## పోలియో చుక్కల వేసిన మండల పార్టీ అధ్యక్షురాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పల్స్ పోలియో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ ఆదేశాలతో త్రిపురాంతకం టౌన్ లో ఆర్టీసీ బస్టాండ్ నందు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని 5 సం" లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన త్రిపురాంతకం మండల అధ్యక్షురాలు ఆళ్ల సుబ్బమ్మ ఆంజనేయ రెడ్డి .



## నగరంలో జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు

నగరం, మేజర్‌న్యూస్: బడుగువర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు శ్రమించి, ఆర్థికంగా ఆదుకున్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి యని రేపల్లె నియోజక వర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నగరంలో జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి, అందరికీ పంచిపెట్టారు. జగన్మోహనరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నిజాంపట్నం కోటేశ్వరరావు, రేపల్లె నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పాగోలు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి లుక్కా బాపనయ్య, నాయకులు డాక్టర్ రాజా, ఖాదర్‌వలి, ఆనంద్, బాబూరావు, వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్కిరాజు సుందరరామకృష్ణకు కళాపురస్కారం ప్రదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత కళాపురస్కారం-2025 కార్యక్రమం ఆదివారం ఉదయం అద్దంకిలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పద్యకవి, రంగస్థల-సినిమా నటులు, గాయకులు, అధ్యాపకులైన అక్కిరాజు సుందరరామకృష్ణకు విస్తృత కళాపురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమానికి వారణాసి రఘురామశర్మ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. పురస్కారాన్ని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి , శైలజ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అక్కిరాజు సుందరరామకృష్ణ సాహిత్య, సంగీత, నాటక రంగ సేవలు అనన్యసాధారణమని కొనియాడారు. కళారంగానికి వారు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా డా. యు. దేవపాలన , పోలూరి వెంకట శివరామ ప్రసాద రావు , శ్రీ యం. కృష్ణ కిషోర్ పుస్తక పరిచయాలు నిర్వహించారు. అదేవిధంగా అక్కిరాజు నటించిన బిల్వమంగళ పాత్ర ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల కళాపురస్కారాల చరిత్రను నిర్వాహకులు గుర్తు చేశారు. గతంలో జీవనసాఫల్య పురస్కారాలను పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి గారు (2023), శ్రీ తనికెళ్ల భరణి గారు (2024) స్వీకరించారని తెలిపారు. అలాగే విఖ్యాత కళాపురస్కారాన్ని డా. కాజా వెంకట సుబ్రహ్మణ్యం గారు (2023), విశిష్ట కళాపురస్కారాలను శ్రీ వారణాసి రఘురామశర్మ గారు (2022), శ్రీ స్వర్ణ సుబ్బారావు గారు (2023), శ్రీ మిద్దెబోయిన ఆంజనేయరాజు గారు (2024), శ్రీ అద్దంకి నాగేశ్వరరావు గారు (2025) అందుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని సాహితీకౌముది%-%అద్దంకి సంస్థ విజయవంతంగా నిర్వహించింది. అనేక మంది సాహిత్య, కళారంగ ప్రముఖులు, అభిమానులు హాజరై కార్యక్రమానికి విశేష శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో కె.వి. పోలిరెడ్డి, కె. పాపారావు, మలాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, నిమ్మరాజు నాగేశ్వరరావు, ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ చుండూరి మురళి సుధాకర్ రావు, కూరపాటి రామకోటేశ్వరరావు, మోటుపల్లి రామదాసు, రత్నాకరం రాము, ఆర్టిస్టు బాలుబీ పి.యల్.వి.నరసింహారావు, సి.హెచ్. గురునాథం. ధేనువకొండ సుబ్బయ్య, అంగలకుర్తిప్రసాదుబీ అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు, కె. రామమోహనరావు, కందికంటి సత్యం మాష్టారు, వర్యం సీతారామశాస్త్రి, మోటుపల్లి రామదాసు, గాడేపల్లి దివాకరదత్తు, వినుకొండ సుధాకర్, కొప్పరపు శ్రీనివాసరావు, పి.సి.హెచ్. కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటుకు శ్రీకారం

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని మండలాల్లో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఇప్పటికే కొన్ని పంచాయతీల నుండి గ్రామా లను వేరు చేసి నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలు తీర్మానించారు. ముండ్లమూరు మండలంలోనీ ఈదర పంచాయతీ నుండి కొమ్మవరం అయో ధ్య నగర్ గ్రామాలను వేరుచేసి కొమ్మవరం పంచాయతీగా, నాయుడు పాలెం పంచాయతీ నుండి తమ్మలూరు పెదరావిపాడు గ్రామాలను వేరు చేసి తమలూరు పంచాయతీగా పసుపుగల్లు పంచాయతీని నుండి చింతలపూర్తి గ్రామాన్ని వేరు చేసి చింతలపూడి పంచాతీగా ఏర్పాటు చేయాలని గ్రామ పంచా యతీలు తీర్మానం చేశారు. దర్శి మండలంలోని వెంకట చల్లంపల్లి గ్రామ పంచాయతీ నుండి అబ్బాయిపాలెం వేరుచేసి అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. దొనకొండ మండలంలోని గంగదే వపల్లి నుండి దొండపాడు గ్రామాలను వేరు చేసి నూతన పంచాయతీ ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా కురిచేడు మండలంలోని దేగనకొండ పంచాయతీ నుండి మర్లపాలెం విడదీసి మర్లపాలెం పంచాయతీ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి డిఎల్‌ఓకి పంపించారు. డిఎల్‌పిఓ నుండి డిపిఓకు కలెక్టర్ పంచాయతీల తీర్మానాలు అందుతాయి. కలెక్టర్ నుండి గ్రామ పంచాయతీల తీర్మానాలు రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్‌కి పంపిస్తారు. కమీషనర్ నూతన పంచాయతీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమోదించి గెజిట్‌ను ప్రకటిస్తారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీలు రూపాంతరం చెందుతాయన్నారు.



## పల్స్ పోలియోలో సొసైటీ చైర్మన్ వెంకట రెడ్డి

సియస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియోలో భాగంగా మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్ కుమా ర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు శాశ్వతం గా ఉపయోగపడుతున్నట్లు 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించి ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ కనగాల



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు లో ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా కొల్లూరు కాకతీయ కళ్యాణ మండపం నందు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశా రు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు: మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: ఐదేళ్లలోపు పిల్లలందరికి పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పోలియో రహిత భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు స్వచ్ఛందగా ముందుకు వచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా రాబోయే తరాలను ఈ వ్యాధి నుండి కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.ప్రియర్షనంద, డా.ఫణికుమార్, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం: ఎంఈఓ రత్నం




కొమరోలు, మేజర్‌న్యూస్: పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం అని కొమ రోలు ఎంఈఓ2 బి వెంకటరత్నం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా విద్యార్థుల కోసం పాఠశాలలో చేపట్టిన ముస్తాబు అనే కార్యక్రమాన్ని కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రారంభించిన సందర్భంగా తెలియజే శారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రధానోపాధ్యా యులు శివనాగేశ్వరరావు అధ్యక్షత వహిం చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖ అధికారి- 2 బి.వి.వెంకటరత్నం మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని ఈరోజు ప్రతిష్టత్మకంగా తీసుకొని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అందరూ ప్రతిరోజు విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కడిగిన ముత్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: మహాత్ముని అవమానం చడం బాధాకరం డీసీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ దేశమును కాపాడగలిగే సత్తా, ఎన్ని అవరోధాలు వచ్చినా ఎదుర్కొనే దమ్ము, ఈడీ కేసులలో కడిగిన ముత్యంలా బయటకు రాగలిగినది ఒక కాంగ్రెస్ పార్టీ నే అని మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యులు జే డి శీలం తెలియజేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంటా అంజిబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యులు శీలం పలు అంశాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రి శీలం మాట్లాడుతూ, ఎన్ డి ఏ కూటమి కాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై ఆరోపించిన కేసులని కూడా కొట్టివేయడం కేంద్ర అధికార పార్టీకి చెంప పెట్టెనన్నారు. కాంగ్రెస్ పార్టీ కడిగిన ముత్యంలా తిరిగి ప్రజా మద్దతును కూడగట్టుకొని దేశాన్ని నిర్దేశించే స్థాయికి కాంగ్రెస్ పార్టీ చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చేందుకు ప్రధాని మోడీ ప్రభుత్వం కుట్రపూరితమైన విధానాలను కొనసాగిస్తుందని మాజీ కేంద్రమంత్రి, జెడి శీలం దుయ్యబట్టారు. జాతిపితామహుడుకు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఇదేనా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఈవీఎం ల విషయమై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంతో ప్రజలు పక్షాన యుద్ధం చేస్తుందని మాజీ కేంద్రమంత్రి శీలం తెలిపారు. ప్రజలను విస్మరించిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణి నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా బాబురావు, ఎస్వీఆర్ కుమార్, బక్క రోశయ్య, ధోనిపూడి రవిబాబు, శంకర్ రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ జగనన్న53వ జన్మదినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల చీలు రోడ్డు సెంటర్ లో బాపట్ల జిల్లా సాధకుడు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాలమేరకు వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు సంచారజాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య జననేత మాజీ సిఎం వైయస్ జగనన్న జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించాలు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతిని గజమాలలతో సత్కరించి ఆయన చేతుల మీదుగా పుట్టినరోజు కేక్ కటింగ్ చేయించారు. కోన రఘుపతి అధ్యక్షతన బాపట్ల వైయస్సార్సీపీ యువజన విభాగం వారి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో చల్లా రామయ్య పాల్గొని జగనన్న పుట్టినరోజును పురస్కరించుకుని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైసీపీ వైస్ ప్రెసిడెంట్ కోకి రాఘవరెడ్డి, బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య మరియు బాపట్ల పట్టణ వైసీపీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, రాష్ట్ర వైసిపీ క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి జాన్ బూదా, వైసీపీ సీనియర్ నాయకులు మణిభూషణం, ఇనగలూరి మాల్యాద్రి, సాయిల మురళీ, బి. పాల్ తదితర నాయకులు మరియు కోన సైనికులు పాల్గొన్నారు.



## బాలికల వసతి గృహంలో రగ్గులు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి సంక్షేమ రథసారథి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని అయోవా బాలికల పాఠశాలలో టీం ఒబేద్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేశారు అనంతరం కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్రాల ఓబేదు,బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ చదలవాద శ్రీనివాసరావు,రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి నీలం వీరేంద్ర, బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సముద్రాల ప్రభుకిరణ్,జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు కంచర్ల ప్రభు,నీలా నాంచారయ్య,నియోజకవర్గ వాలంటీర్ల విభాగం అధ్యక్షులు తోక వెంకట సతీష్, పట్టణ ఎస్సీ విభాగం అధ్యక్షులు రేగులగడ్డ కమల్ దేవ్, 20 వార్డు ఇంచార్జి పంతగాని రమేష్,26,27 వార్డు ఇంచార్జు అబ్దుల్ ఖుద్దుస్, గౌస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అమీన్,మిషన్ కాంపౌండ్ యూత్ 16వ వార్డు గోడౌన్స్ యువత పాల్గొన్నారు.

## ఎస్టీ కుటుంబాలకు నెస్లే కంపెనీ నిత్యావసరాల పంపిణీ



సూర్య ప్రతినిధి, బాపట్ల

మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ఎస్టీ కుటుంబాలకు నెస్లే కంపెనీ నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం బాపట్ల పట్టణంలోని రైల్వే పేటలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.జిల్లా వ్యాప్తంగా 600 ఎస్టీ కుటుంబాలకు 13 రకాల నిత్యావసర సరుకులు అందించడం సంతోషకరమని కలెక్టర్ తెలి పారు. ముఖ్యంగా నిరుపేద ఎస్టీ కుటుంబాలను గుర్తించి బాధ్యతాయుతంగా సహాయం అందించాలని సూచించారు. రైల్వే పేటలో 65 కుటుంబాలకు సరుకులు అందించడం శుభ పరిణామమని పేర్కొని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అబ్బులు, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, నెస్లే కంపెనీ అధికారి వసీమ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం: ఎంపిపి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రేమ దయా కరుణ క్షమాగుణం కలిగి ఉండాలని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు అన్నారు. భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో ఎంపీడీవో అధ్యక్షతన మండలం పరిధిలోని అన్నీ శాఖల సిబ్బంది సమన్వయం తో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిదులుగా మండల ప్రత్యేక అధికారి బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖ జె డి డాక్టర్ బి వేణుగోపాలరావు హాజరై ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఐకమత్యంగా ఉండాలని తెలియ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ ప్రజలందరూ ఏసు క్రీస్తు చూపించిన సేవాగు ణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఎంపీడీవో సాతు లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలం దరూ దయాగుణం ప్రేమ ఆప్యాయతలు కలిగి ఉండాలన్నారు.దైవ ప్రసంఘీకులుగా స్థానిక ఎంఈఓ నీలం దేవరాజు మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరు సేవాదృక్పథం ప్రేమ, కరుణ,క్షమాగుణం కలిగి ఉండాలన్నారు. తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు, కార్యక్రమంలో పాల్గొన్నవారిఅందరికీ క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేసారు.ప్రార్థన అనంతరం క్రిస్మస్ కేక్ కటింగ్ లో అతిథులు పాల్గొన్నారు.సూరేపల్లి స్కూల్ చిన్నారులు దేవుని పాటలలు ఆలపిం చారు. జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి ,స్థానిక ఏటీఎం గుడిమెట్ల శ్రీమ న్నారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వేటపాలెం మండలం పందిల్లపల్లి గ్రామంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి భారీ కేక్‌ను కట్ చేసి పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా జరి పారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు సాధు రాఘవరావు, గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, వేటపాలెం యూత్ అధ్యక్షుడు ఖాదర్, బీసీ సెల్ అధ్యక్షుడు ఉమా, అక్కల విజయభాస్కర్‌రెడ్డి, చంద్రారెడ్డి, అయ్య పుత్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన పాలన సాగిందని కొనియాడారు. భవి ష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయడా నికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## చీరాలలో హిందూ సమ్మేళనం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల: చీరాల హైస్కూల్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనానికి విశ్వహిందూ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మద్దులూరి గౌరీ అమర్నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులను సంఘటితం చేయడం, సమాజంలో సమరసత పెంపొందించడం, స్వదేశీ భావన, కుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే హిందూ సమ్మేళనం లక్ష్యమని తెలిపారు. మార్పు వ్యక్తి నుంచే ప్రారంభమై సమాజం, దేశాన్ని ముందుకు నడిపిస్తుందన్నారు. ఈ హిందూ సమ్మేళనం సమాజ ఐక్యతకు, హిందూ ధర్మ విలువల పరిరక్షణకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## పిజిఆర్ఎస్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ వి.వినోద్‌కుమార్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సోమవారం ప్రజల సమస్యల అర్జీల స్వీకరణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందనిజిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ తెలిపారు. నిర్వహణలో అన్ని శాఖల జిల్లా అధికారులు పి.జి.ఆర్.ఎస్. అర్జీలను సమీక్షిస్తారు. ప్రజలు తమ సమస్యల అర్జీలను జిల్లా కలెక్టరేట్, ప్రతి రెవెన్యూ డివిజన్, మండల తహశీల్దార్ కార్యాలయాల్లో అందజేయవచ్చని,తద్వారా పరిష్కారం పొందని సమస్యల కోసం 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు లేదా Meekosam.ap.gov.in లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు



## కొల్లూరులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరులో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మండలం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,గుమ్మడి శివ ల ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తేనెటి విందు ఏర్పాటు చేసి కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మడి శివ,సంఘం డైరీ డైరెక్టర్ గుత్తికొండ జ్ఞానానంద భగవాన్ , కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు నాణ్యమైన మాంసం అందించాలి

సూర్య ప్రతినిధి బాపట్ల మేజర్‌న్యూస్: రాష్ట్ర మీట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు ఆదివారం బాపట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మార్కెట్, బీచ్, పాత బస్టాండ్ రోడ్‌లోని చికెన్, మటన్ దుకాణాలను తనిఖీ చేసి అపరిశుభ్ర మాంసాన్ని స్వాధీనపరచి, కొన్ని షాపులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,నాణ్యమైన మాంసం అందించడం, స్లాట్ హౌస్ ఏర్పాటు, అవినీతి రహిత సర్ఫరా కొనసాగించడం ప్రభుత్వ దిశానిర్దేశమని తెలిపారు. ఏపీ మాంసం అభివృద్ధి కార్పొరేషన్ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ, మున్సిపల్ వెటర్నరీ డాక్టర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: వైయస్సార్‌సీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మండలంలో ఘనంగా నిర్వహించాయి మండల కేంద్రమైన సంతమాగులూరు లో జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి వైసిపి సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పలు అభివృద్ధి పథకాలను చేపట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు జడ్పిటిసి ఆడవి శ్రీనివాసరావు గడ్డం సుబ్బారెడ్డి నర్సిరెడ్డి బండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నల్లూరి అంజయ్య నేటి తరానికి మార్గదర్శి




మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పేదల కొరకు జీవితాన్ని త్యాగం చేసిన ప్రముఖ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ నల్లూరి అంజయ్య నేటి యువతరానికి మార్గదర్శి అని సిపిఐ జాతీయ కార్యదర్శి రావుల వెంకటయ్య కొనియాడారు. ఆదివారం కొత్తపల్లి పంచాయతీ మారెళ్లగుంటపాలెంలో కొత్తూరి సుబ్బమ్మ పేరయ్య కమ్యూనిటీ హాల్లో సిపిఐ శత వార్షికోత్సవం నల్లూరి అంజయ్య శత జయంతి సభ జరిగింది. ఈ సభకు సీనియర్ నాయకులు ప్రకాశ్‌రావు అధ్యక్షత వహించారు. రావుల వెంకటయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అదే విధంగా రాష్ట్ర ప్రజానాట్య మండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలు పట్టివేత



బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీధి కుక్కలను మండల కేంద్రం బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు ఆధ్వర్యంలో గ్రామంలో వీధి కుక్కలను కార్మికులు చేత బంధించి బోనులు పెట్టి బంధించారు. పట్టుకున్న వీధి కుక్కలను అడవుల్లో వదిలిపెడతామని తెలిపారు. వాహన చోదకులు, పిల్లలు, వృద్ధులపై కుక్కలు దాడిచేసి గాయపరుస్తున్నాయని ప్రజల ఫిర్యాదుతో వీధి కుక్కలను బంధించారు. దీనిపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ప్రకాశం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు (జడ్పీటీసీ) గుంటక తిరుపతిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల, గ్రామ, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన చీమకుర్తి





చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి 21వ నగరోత్సవం గోవింద నామస్మరణతో చీమకుర్తిలోని పురవీధులు మారు మ్రోగింది. శ్రీ స్వామి వారిని ప్రత్యేకంగా అలంక రించిన వాహనంలో ఉంచి మంగళ వాయిద్యాలతో, భారీగా బాణాసంచా కాలుస్తూ హరిహర క్షేత్రము నుండి బయలుదేరి మెయిన్ రోడ్డు, ఇసుక వాగు సెంటర్ లోని శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి గుడి ప్రక్కన శ్రీకృష్ణ మందిరం వరకు నగరోత్సవం కనుల పండువుగా కొనసాగింది. నగరోత్సవములో మహిళలు ప్రదర్శిం చిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషముగా ఆకట్టుకుంది. చిన్నారులు భక్తిశ్రద్ధలతో జ్యోతులను పట్టుకుని స్వామి వారి మీద భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి విశేషంగా గోవింద స్వాములు, అయ్యప్ప స్వాములు భవాని స్వాములు శివ స్వాములు సర్వ దీక్ష స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పల్స్ పోలియోలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్య క్రమం గిద్దలూరు పట్టణము రైల్వే స్టేషన్‌లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, బాదుల్ల, మాజీ ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,కొప్పుల నర్సింహులు, మునగ నూరి రామకృష్ణ, రమేష్,శివ పురం రవి కుమార్,ప్రసాద్, ముప్పు రీ శ్రీనివాసులు పాల్గొనడం. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్య క్రమం విజయవంతం చేయాలని పోలియో రహిత భారత్ ను చూడాలని కోరడం జరిగింది.

## మడనూరు బీచ్‌లో విద్యార్థి మృతి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం లోని మడనూరు బీచ్ వద్ద సముద్రంలో మునుగుతూ మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే ఒంగోలు పేస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి కొమరి హర్ష సాయి (17) సముద్రంలో ఈత కొడుతూ ప్రమాదవ శాత్తు అలల తాకిడికి తట్టుకోలేక సముద్రంలోకి అలలు లాక్కొని పోవడంతో మృతి చెందడం జరిగింది. మరొకరి పరిస్థితి విషమయంగా ఉన్నట్లు సమచారం. పేస్ కళాశాలకి చెందిన 9 మంది విద్యార్థులు మడనూరు సముద్రానికి రావడం జరిగిందని, వీరిలో ఆరుగురు విద్యార్థులు సముద్రంలో మునుగుతున్న సమయంలో బీటెక్ చదువుతున్న నెల్లూరు జిల్లాకు చెందిన కె. హర్ష సాయి (18) అనే యువకుడు మృతి చెందడం జరిగిందని, మరొకరి పరిస్థితి విషయంగా ఉంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ వేముల సుధాకర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలియజేశారు.

## విజయవంతంగా పల్స్‌పోలియో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న వెలిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ హైమావతి, నాగమౌనిక పాల్గొన్నారు. మొత్తం వెలిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 0–5 ఇయర్స్ చిన్న పిల్లలు 1765 మంది ఉండగా ఆదివారం 1738 మంది అనగా 98.47శాతం మందికి పోలియో చుక్కలు వేయటం జరిగింది. మిగిలిన పిల్లలకి రేపు ఎల్లుండి కూడా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని డాక్టర్ హైమావతి తెలిపారు.



## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని బుచ్చన పాలెంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ విభాగం, డాక్టర్స్ విభాగం కార్యదర్శి డాక్టర్ ఎర్రం రెడ్డి వెంకట్ రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి ఎస్సీ సెల్ నాయకులు మల్లెల ఏబుఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నా వెంకట రాంబాబు పాల్గొని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాయని, కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు వై వెంకటేశ్వరరెడ్డి, మండల, నగర పంచాయతీ నాయకులు పాల్గొన్నారు .

## వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రామకూరు గ్రామంలో వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి అద్దంకి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు. భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పంగులూరు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావుకు, అడ్డగడ్డ ఆంజనేయులుకు, గ్రామ నాయకులకు కేకును అందించారు. ఈ సందర్భంగా చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా జగన్మోహన్‌రెడ్డి పరిపాల సాగింది అన్నారు. అందరి ఆశీస్సులతో జగన్మోహన్ రెడ్డి వర్ధిల్లాలి అన్నారు. మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్న వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్,వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుగురు జూదరులు అరెస్ట్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని బూదవాడ గ్రామంలోని పొలాల వద్ద పేకాట ఆడుతున్న సమాచారంతో పోలీసులు దాడి చేసి 7 మంది జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 14,250 రూపాయలు స్వాధీనం చేసుకోవటం జరిగిందని. సోమవారం 7 మంది జూదరులను, స్వాధీనం చేసుకున్న 14,250 రూపాయలను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు చీమకుర్తి సి.ఐ.,డి. ప్రసాద్ తెలిపారు.

# గంగసాని నేతృత్వంలో జగన్ జన్మదిన వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్య మంత్రి , వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పామూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. కనిగిరి వైసిపి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనల మేరకు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ సియం జగన్ కేక్ కట్ చేసి ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి, రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గంగసాని లక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, మెడబలిమి ముసలయ్య, గట్ల విజయభాస్కర్ రెడ్డి , ఎలికా అచ్చయ్య, గంగిరెడ్డి వెంకట రెడ్డి, రెక్కల అనిత, ఇర్రి కృష్ణారెడ్డి, చాంద్ బాషా, షేక్ గయాజ్, ఏసురత్నం పాల్గొన్నారు. మండల వైసిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వగ్గంపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## చిన్నగంజాంలో పల్స్‌పోలియో

చిన్నగంజాం మేజర్‌న్యూస్ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ప్రభాకరరావు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆయన తెలిపారు. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజయవంతంగా పల్స్‌పోలియో

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలు ప్రభుత్వ ఆయుర్వేదిక వైద్యశాల నందు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న జనసేన పార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ మండలంలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లల కు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు వారి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేయించాలని గ్రామ ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రవికిరణ్ అధ్వర్యంలో జగన్ జన్మదినం

రేపల్లె మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పపురస్కరించుకొని మండలంలోని పేటేరులో కనపర్తి రవికిరణ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.బర్త్‌డే కేక్ కట్ చేసి జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావు ప్రభాకర రావు, గ్రామ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ అధ్యక్షుడిగా మార్నేని రామారావు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని యుటిఎఫ్ భవన్‌లో ఆదివారం పామూరు మండల యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ శాఖ నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యాయులు హక్కుల పరిరక్షణకు బలమైన నేతృత్వంలో అవసరమున్న అభిప్రాయంతో ఈ ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజా రహంతుల్లా వ్యవహరించగా జిల్లా కార్యదర్శి వి.సాంబశివరావు ఎన్నికల పరిశీలకులుగా హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో మార్నేని రామారావును పామూరు మండల యుటిఎఫ్ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ ఉద్యమంలో అనుభవం సంఘ బద్ధదతో గుర్తింపు పొందిన మార్నేని రామారావు నేతృత్వంలో మండల శాఖ మరింత బలోపేత మవుతుందని ఉపాధ్యాయ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేశారు. అదే విధంగా డోల ఉదయ్‌కుమార్‌ను ప్రధాన కార్యదర్శిగా వడ్లమాని శ్రీనివాసులను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం వారి హక్కుల సాధన, విద్యారంగ అభివృద్ధి లక్ష్యంగా సమర్థంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఎన్నికల అనంతరం పలువురు ఉపాధ్యాయులు నూతన అధ్యక్షులు మార్నేని రామారావుకు అభినందనలు తెలిపారు.

## 29న హైలెవల్ వంతెన ప్రారంభం



బల్లికురవ, మేజర్‌న్యూస్: బల్లికురవ, అద్దంకి రహదారిలో అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలోని 32వ మైలు వద్ద రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన హై లెవల్ వంతెన ఈ నెల 29న ప్రారంభం కానుంది. ఇందుకోసం మిగిలిపోయిన పనులను ఆదివారం నుండి ఆరంభించారు. ఆరు శతాబ్దాలకు పైగా నిర్మితమై పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఏబిసి పురాతన వంతెనను తొలగించి నూతన వంతెన నిర్మాణం పూర్తిచేశారు. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో హై లెవల్ వంతెన రూపుదాల్చింది. వంతెనకు ఇరువైపులా ప్రధాన రహదారికి అనుసంధానం చేస్తూ తారు రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉందని ఈ నెల 29వ తేది లోపు పనులను పూర్తి చేసి వంతెనను ప్రారంభిం చేందుకు గుత్తేదారు వెంకయ్య పనులు వేగవంతం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని ఆయన తెలియచేశారు.

## వైసీపీ నిర్లక్ష్యం ప్రజలకు శాపం

- **చౌటపాలెంలో 30 లక్షలతో నిర్మించి నిరూపయోగంగా వాటర్ ట్యాంక్**





దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చౌట పాలెంలో వాటర్ ట్యాంక్ ను టిడిపి ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేశారు. 30 లక్షల రూపా యలు పైగా నిధులు వెచ్చించి ఓవర్ హెడ్ ట్యాంకు సంపు నిర్మించారు. 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడింది అప్పట నుండి ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప ఎక్కడ అభివృద్ధి లేదని ప్రజలు అంటున్నారు. మోటర్లు ఏర్పాటు చేయకుండా గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పదం పథకం నిరూపయోగం గానే మిగిలిపోయి ప్రజల ఇబ్బందులు పడుతున్నారు గ్రామానికి శివారు లో ఉన్న రెండు కులాయాలు వద్ద నడచి వెళ్లి మంచి నీటిని పట్టుకొని మోసుకు రాలేక అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ట్యాంకు వద్ద చెత్తాచెదారంతో నిండిపోయింది. మంచినీటి ట్యాంకు వద్ద కంపచట్లతో మూసుకుపోయింది. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఈ సమస్యపై దృష్టి సారించి మంచి నీటి సమస్యను తీర్చాలని చవటపాలెం గ్రామస్తులు కోరుతున్నారు.

## కృష్ణవేణికి అభినందనలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండల వీఆర్‌వో అసోసియేషన్ అధ్యక్షురాలిగా, జేఏసీ అమరావతి మహిళా విభాగం చీరాల డివిజన్ ప్రధాన కార్యదర్శిగా తన్నీరు కృష్ణవేణి ఎన్నికైన సందర్భంగా తోటి వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బంది ఆమెను ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్‌వోలు, రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సమగ్రంగా అధ్యయనం చేసి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం కావడానికి, ఉద్యోగుల హక్కులు, గౌరవం పరిరక్షణకు తన వంతు బాధ్యతగా పనిచేస్తానని ఆమె తెలిపారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చొరవ చూపుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఆర్‌వోలు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



## టిడిపి ప్రకాశం లోక్‌సభ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి ప్రకాశం లోక్‌సభ అధ్యక్షుడిగా కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని రాష్ట్ర టిడిపి కమిటీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉగ్ర నరసింహారెడ్డి నియామక వార్త వెలువడగానే టిడిపి శ్రేణులు హర్షధ్వానాలతో ఉప్పొంగి పోయారు. పట్టణంలో పలు చోట్ల బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకుడికి జిల్లా బాధ్యలు అప్పగించడం సముచిత నిర్ణయమని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతంగా పల్స్‌పోలియో



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చాకిచర్ల, కరేడు ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 5ఏళ్ల లోపు పిల్లలకు చాకిచర్ల, కరేడు వైద్యాధికారులు పి.ప్రణుత, అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. మండలంలో 97శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. మిగతా పిల్లలకు ఒకటి రెండు రోజుల్లో ఇంటింటికి తిరిగి 100శాతం పూర్తి చేస్తామని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతం



బల్లికురవ, మేజర్‌న్యూస్: పోలియో ఆదివారం కార్యక్రమంలో భాగంగా మండలంలో 98శాతం లక్ష్యాలను పూర్తి చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని అన్ని గ్రామాల్లో 44 పోలియో బూత్‌లు ఏర్పాటు ద్వారా మూడు మొబైల్ టీమ్‌లు సంయుక్తంగా 5600 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం కాగా ఆదివారం 98శాతం లక్ష్యాలను పూర్తి చేశారు. స్థానిక వైద్యాధికారులు రవితేజ, రమీజ్ అహ్మద్, ఆశా వర్కర్లు , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. బల్లికురవలో సర్పంచ్ అంజిబాబు గ్రామ పంచాయతీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ఈ నెల 22, 23 తేదీల్లో కూడా పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారుల ఇళ్ల వద్ద ఆరోగ్య సిబ్బంది చుక్కలు వేస్తారన్నారు.